Postel No. MBN/08/2016-2018


పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు, చర్మవ్యాధులతో పాటు అన్ని రకాల రోగాలకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895

# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com
Published from mahabub nagar సంపుటి :24 సంచిక :258 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శనివారం 10 జనవరి 2026 పేజీలు :12 వేల రూ5 /-

## పురపోరుకు అంతా రెడీ..

**హైదరాబాద్ జనవరి 9:**రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. సంక్రాంతి పండుగకు మూడు రోజులు ముందుగానే ప్రకటించే అవకాశం ఉంది. నేడు రాజకీయ పార్టీలతో తెలంగాణ ఎన్నికల అధికారి భేటీ కానున్నారక. స్థానిక సంస్థల ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించనుంది. రాష్ట్రంలో 117 మున్సిపాలిటీలకు ఈనెల 20లోగా నోటిఫికేషన్ వెలువడే అవకాశముందని తెలిసింది. తెలొంగాణలోని 117 మునిసిపాలిటీలు, 6 మునిసిపల్ కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీని షెడ్యూల్ ప్రకారం సిద్ధంచేస్తోంది. ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌ల పరిధిలో వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నారు.మున్సిపాలిటీల్లో ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని, కార్యదర్శి మంద్ మకరంద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల కమిషనర్లతో బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎప్పుడైనా మున్సిపాలిటీకి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. ఇటీవల పంచాయతీ ఎన్నికలను మూడు దఫాలుగా సజావుగా నిర్వహించిన నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలను కూడా మూడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారుఈనెల 12న అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని, 13న పోలింగ్




కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ.. ఆ వెంటనే 'టీ-పోల్' సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు సూచించారు.. 16న ఫొటోలతో కూడిన ఓటర్ల తుది జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించాలని మున్సిపల్ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు అందాయి. సంక్రాంతి పండగ ముగిసిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి ఫిబ్రవరి నెలాఖరుకు ఎన్నికలను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తుంది. మున్సిపల్‌ఎన్నికలకు సంబంధించి నేడు జరిగే ప్రజాప్రతినిధుల సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశముంది.

## శాటిలైట్ సాయంతో... సంక్రాంతికి ట్రాఫిక్ క్లియర్....



**నల్గొండ, జనవరి 9:** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ప్రధానమైంది. ముఖ్యంగా సంక్రాంతి , దసరా వంటి పండుగ సమయాల్లో ఈ రోడ్డుపై వాహనాల రద్దీ ఏ స్థాయిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కిలోమీటర్ల మేర బారులు తీరే వాహనాలు, టోల్ ప్లాజాల వద్ద గంటల తరబడి వేచి చూడటం ప్రయాణికులకు ఒక నరకంలా మారుతోంది. అయితే, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా నేషనల్ హైవే అథరిటీ ఆఫ్ ఇండియా అడుగులు వేస్తోంది. తాజాగా యాదాద్రి జిల్లాలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద శాటిలైట్ ఆధారిత టోల్ వసూలు విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షంచారు. గురువారం సాయంత్రం పంతంగి టోల్ ప్లాజాలో మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా విజయవాడవైపు వెళ్లే మార్గంలో 8 బూత్‌లను ఈ పరీక్ష కోసం కేటాయించారు. దాదాపు అరగంటపాటు సాగిన ఈ ట్రయల్ రన్‌లో శాటిలైట్ సాంకేతికత పనితీరును అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ నూతన విధానంలో వాహనం టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. శాటిలైట్, హై- స్పీడ్ కెమెరాల సాయంతో - మిగతా3లో

## అగ్రి యూనివర్సిటీలో పరీక్ష పత్రాల లీక్

### ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం:హరీష్ రావు



**హైదరాబాద్:**ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన పరీక్ష పత్రాల లీక్ ఘటన, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ చేతగాని తనాన్ని, అసమర్థతను, అవినీతిని బట్టబయలు చేస్తోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు.మొన్నటి - మిగతా3లో

## 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

**హైదరాబాద్ జనవరి 9:**తెలంగాణను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ), ఇమేజ్ 2.0 వంటి నూతన విధానాలను అమలు చేస్తోంది. 2025-26 నాటికి రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు, 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించి, హైదరాబాద్‌ను జీసీసీ హబ్‌గా మార్చనున్నారు. యానిమేషన్, గేమింగ్ రంగాల కోసం ఇమేజ్ 2.0 విధానాన్ని తెస్తూ.. సృజనాత్మక రంగంలో యువతకు ఉపాధి పెంచనున్నారుతెలంగాణను ప్రపంచ ఐటీ రంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది. ముఖ్యంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) పాలసీ,



ఇమేజ్ 2.0 విధానాలను - మిగతా3లో



## కవితను టార్గెట్ చేసిన కేటీఆర్ టీమ్...

**హైదరాబాద్, జనవరి 9:**శాసనమండలిలో మొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగంతో మాట్లాడింది కదా.. తమ కుటుంబ దైవం లక్ష్మనరసింహస్వామి, తన ఇద్దరు కొడుకుల పై ఒట్టు వేసి.. తనది ఆస్తికోసం పోరాటం కాదని.. ఆత్మగౌరవం కోసం పోరాటమని చెప్పింది కదా.. పదేళ్లలో ఏం పీకి కట్టలు కట్టిన మని జాతీయస్థాయికి పోయినమని.. తన తండ్రి పరిపాలనను ఉద్దేశించి విమర్శించింది కదా.. ఇక ఎప్పుడైతే కవిత ఆ మాటలు మాట్లాడిందో.. అప్పటినుంచి కేటీఆర్ కాంపౌండ్ లో పనిచేసే వ్యక్తులు రెచ్చిపోవడం మొదలుపెట్టారు.సోషల్ మీడియాలో కవితను ఉద్దేశించి పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అసలు ఆమె ఉంటే ఎంత.. చస్తే ఎంత అన్నట్టుగా పోస్టులు పెడుతున్నారు. వాస్తవానికి ఇటీవల కాలంలో కవిత మీద కాంగ్రెస్ పార్టీ కంటే, కాషాయం పార్టీ కంటే గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియానే యుద్ధం చేస్తోంది. కవిత వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా పోస్టులు పెడుతోంది. ఇక కిరాయి యూట్యూబ్ ఛానల్స్ అయితే పిచ్చిపిచ్చిగా వార్తలను ప్రసారం చేస్తున్నాయి. కెసిఆర్ లాంటి మహానుభావుడి కడుపులో కవిత అనవసరంగా పుట్టిందని.. ఇప్పుడు తండ్రికి తలంపులు తెచ్చే దుర్మార్గానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తున్నారు. చెత్త అని, చెదలు అని, కేసుల మాఫీ - మిగతా3లో

## రైతన్నలకు గుడ్ న్యూస్... కొత్త పథకాలు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 9 :** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన జీవిత లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఇవాళ (శుక్రవారం) అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి వ్యవసాయ పథకాలను మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. దివంగత ఎన్టీఆర్ దీవెనలతో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టులో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ డీపీఆర్‌లో లేదని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో కెనాల్స్‌కు నిధులు మంజూరు చేశామని తెలిపారు.

**గోదావరి నీళ్లు వస్తాయి..**

బీఆర్ఎస్ పాలనలో మూలకిపడిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పున:ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. 350 మంది రైతులకు రూ.1.07 కోట్లు విలువైన యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ పథకం ప్రారంభించినట్లు వివరించారు. వ్యవసాయ ఉద్యాన పామాయిల్ సాగుపై శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో అవగాహన సదస్సు నిర్వహించామని పేర్కొన్నారు. నాలుగో పంపు హౌస్ నిర్మాణంతో



దమ్మపేట, అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు వస్తాయని వెల్లడించారు. ఆయిల్ ఫామ్‌లో అంతర పంటలుగా కోకూ, జాజి, వక్క, మిరియం, సాగుతో రైతులకు అదనపు లాభాలు వస్తాయని తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..**

దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ రంగంలో అగ్ర భాగాన ఉండాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు తమ ప్రభుత్వం పట్టుదలగా ఉందని పేర్కొన్నారు. సన్నకారు రైతులకు మేలు చేయాలని వ్యవసాయ - మిగతా3లో



## జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు!

**న్యూఢిల్లీ జనవరి 9:** వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. తొలిరోజు పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న 2026-27 వార్షిక బడ్జెట్ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. అయితే ఈ సారి ఫిబ్రవరి 1 ఆదివారం రావడంతో బడ్జెట్ను ప్రవేశపెడతారా లేదా అనే సందేహాలు తలెత్తుతున్న క్రమంలో ఇప్పుడు సర్వత్రా చర్చ నడుస్తోంది. మరోపక్క ప్రభుత్వం ప్రవేశపెట్టే ఈ బడ్జెట్పై మధ్య తరగతి ప్రజలు, రైతులు, యువత? కోటి ఆశలు పెట్టుకు న్నారు. ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. 2017 నుంచి ఇదే సంప్రదాయం కొనసాగుతోంది. అయితే, ఈ సారి ఫిబ్రవరి 1న ఆదివారం రావడం, ఆ రోజు సెలవు దినం కావడంతో బడ్జెట్ ప్రవేశ పెడతారా.. లేదా అనే దానిపై - మిగతా3లో

## ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది

**: సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ జనవరి 9:** ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం ప్రసంగించారు. ప్రపంచస్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మనరాష్ట్రంలో ఉందని తెలియజేశారు. పెట్టుబడిదారులకు - మిగతా3లో

వార్తాతరంగాలు

శనివారం 10 జనవరి 2026

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఏ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోదేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

# వారసుడు నుంచి లీడర్ ముద్ర...



**విజయవాడ, జనవరి 9:**యువనేత నారాలోకేశ్ తన పనితీరు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. యోగాంధ్ర నిర్వహణ ద్వారా ప్రధాని మోదీ అభిమానాన్ని పొందారు. యువనేతల్లో నారాలోకేశ్ పనతీరుపై మోదీకి ఎంతో గురి. ఇక విద్యాశాఖ మంత్రిగా ఆయనచేపట్టిన సంస్కరణలకు.. అటు టీచర్ల నుంచి ఇటు విద్యార్థుల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఇక పెట్టుబడుల విషయంలో అయితే.. ఇండియన్ ఇండస్ట్రీ అంతా ఆయనను హీరోగా చూస్తోంది. దానికి ది వీక్ మ్యాగజైన్ కవర్ పేజీనే సాక్ష్యం. బీహార్ ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడి యువత ఆయనకు పట్టంకట్టారు. అలాగే రాజకీయాలను రాజకీయంగానే డీల్ చేస్తున్నారు. రెడ్ బుక్ అంటూ తప్పు చేసిన వాళ్లంతా వణికిపోతున్నారు.నారా లోకేష్ ను నాలుగైదేళ్ల కిందట వారసుడిగా మాత్రమే చూసేవాళ్లు. కానీ తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సమర్థవంతమైన నాయకుడిగా ఎదుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే, వ్యవస్థలో ఆయన తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు సంచలనం సృష్టిస్తున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో, ఇటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో ఆయన చూపిస్తున్న చొరవతో సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.లోకేష్ పనితీరు కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందుతోంది. ముఖ్యంగా 'యోగాంధ్ర' వంటి వినూత్న కార్యక్రమాల నిర్వహణ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టిని ఆకర్షించడమే కాకుండా, ఆయన అభిమానాన్ని కూడా చూరగొన్నారు. యువ నాయకత్వంలో లోకేష్ చూపిస్తున్న పరిణతి, అంకితభావంపై ప్రధానికి ఎంతో నమ్మకం ఏర్పడటం విశేషం. ఇది ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఒక బలమైన పునాదిగా మారుతోంది.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో లోకేష్ ఒక ఇండస్ట్రియల్ హీరో గా అవతరించారు. అంతర్జాతీయ కంపెనీలను ఏపీ వైపు మళ్లించడంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు భారతీయ పారిశ్రామిక రంగాన్ని అబ్బురపరుస్తున్నాయి. తాజాగా ప్రముఖ ది వీక్ మ్యాగజైన్ కవర్ పేజీపై ఆయనను ప్రదర్శించడం, ఆయన పెరుగుతున్న ప్రాభవానికి నిదర్శనం. పెట్టుబడుల విషయంలో ఆయన చూపిస్తున్న వేగం చూస్తుంటే, రాబోయే రోజుల్లో ఏపీ పారిశ్రామిక హబ్‌గా మారడం ఖాయమనిపిస్తోంది.లోకేష్ ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాలేదు. బీహార్ వంటి ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడ ఆయనకు లభించిన ఆదరణ అసాధారణం. అక్కడి యువత లోకేష్‌ను ఒక రోల్ మోడల్‌గా భావించి బ్రహ్మరథం పట్టడం చూస్తుంటే, ఆయన జాతీయ స్థాయిలో ఎదగగల సత్తా ఉన్న నాయకుడని స్పష్టమవుతోంది. క్షత్రస్థాయి సమస్యలపై అవగాహన, ఆధునిక సాంకేతికతపై పట్టు ఉన్న లోకేష్, నిశ్చయంగా దేశ రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగే భవిష్యత్ నాయకుడు అని ఎక్కువ మంది అంచనా వేస్తున్నారు.

# ఇదేం... దాడి...
# మహిళా అధికారి క్యారెక్టర్ పై కథనాలా

**హైదరాబాద్, జనవరి 9:**రాజకీయ నేతలు రాజకీయ కుట్రల కోసం హద్దులు దాటిపోతూంటారు. ఇప్పటి వరకూ రాజకీయ నేతలు.. రాజకీయ నేతలపై కుట్రలు చేసుకుంటూ..తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఉంటారు. కానీ తెలంగాణలో ఇది మరో స్థాయికి దిగజారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలేయడానికి.. ఓ మంత్రి అంటూ.. మరో ఐఏఎస్ అధికారిణి పేరును లింక్ పెట్టి తప్పుడు ప్రచారాలు ప్రారంభిస్తున్నారు. ఓ ఊరూపేరూ లేని చానల్ లో ఆ కథనాన్ని ప్రసారం చేయిస్తున్నారు. తర్వాత ఆ వీడియోను బీఆర్ఎస్ సోషల్ మీడియాకు చెందిన వారు పోస్టు చేసి.. ఆ మంత్రి ఎవరు.. ఆ ఐఏఎస్ అధికారి ఎవరూ అంటూ క్విజ్ ప్రోగ్రాం పెట్టి వైరల్ చేస్తున్నారు. రాజకీయ నేతలు తమపై బురద చల్లించుకోవడానికి.. ఎదుటి వారిపై చల్లడానికి రెడీగా ఉంటారు. కానీ ఈ విషయంలోకి మహిళా ఐఏఎస్ అధికారిని తీసుకు రావడమే అత్యంత వివాదాస్పదమైన అంశంగా మారింది.గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సోషల్ మీడియా తప్పుడు ప్రచారం, కొన్ని వార్తా సంస్థల తీరు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేయడం ఆమె కుటుంబాన్ని ఈ వివాదంలోకి లాగడంపై పౌర సమాజం నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం ఊహాగానాలతో ఆమె వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన ఆరోపణలు చేస్తున్నారు. పరోక్షంగా కాకుండా, దాదాపు నేరుగా ఆమెను ఉద్దేశిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు జర్నలిజం విలువలకే మచ్చ తెచ్చేలా ఈ కథనాలు ఉంటున్నాయి.ఈ వివాదంలో బీఆర్ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్, ఆ పార్టీ మద్దతుదారులు, సోషల్ మీడియా కార్యకర్తలు సానుభూతి చూపిస్తున్నట్లుగా నటిస్తూ.. ట్వీట్లు చేస్తున్నారు. ఆ వీడియోను కావాలని వైరల్ చేస్తున్నారు. వారి ప్రమేయం ఉండ బట్టే వాటిని ఇలా వైరల్ చేస్తున్నారని అనుకోవచ్చు. ఒక ఉన్నత స్థాయి అధికారిణి ప్రతిష్టను దెబ్బతీసేలా అసభ్యకరమైన గాసిప్స్‌ను వీరు వ్యాప్తి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైకి సానుభూతి చూపిస్తున్నట్లు నటిస్తూనే, లోలోపల అసత్య ప్రచారాన్ని క్షత్రస్థాయిలోకి తీసుకెళ్లే వ్యూహాన్ని వీరు అమలు చేస్తున్నారు.రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై పైచేయి సాధించడానికి అనేక మార్గాలను అన్వేషించవచ్చు, కానీ ఒక మహిళా అధికారిణి వ్యక్తిత్వాన్ని హననం చేయడం, ఆమె క్యారెక్టర్‌ను తక్కువ చేసి చూపడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కేవలం సదరు అధికారిణిని మాత్రమే కాకుండా, ఆమె కుటుంబాన్ని కూడా ఈ వివాదాల్లోకి లాగడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపేలా జరుగుతున్న ఈ దాడులు సదరు అధికారిణి మానసిక ధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇది వ్యవస్థకే ప్రమాదకరం. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మహిళా అధికారులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వినిపిస్తోంది.

# కవ్విస్తున్న చైనా....




**న్యూఢిల్లీ, జనవరి 9:**భారత్‌తో మంచిగా ఉన్నట్లు నటిస్తూనే వెనుక గోతులు తవ్వే చర్యలో చైనా ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటుంది. తాజాగా పాకిస్థాన్, చైనా సంబంధాలు బలోపేతమయ్యాయంటూ బలుచిస్థాన్ మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలూచ్.. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) ప్రాజెక్టు చివరి దశకు చేరుకుందని.. ఈ క్రమంలో తన పెట్టుబడులను కాపాడుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న చైనా నేరుగా తన సైన్యాన్ని బలూచిస్థాన్ గడ్డపై దింపేందుకు సిద్ధమవుతోందని లేఖలో రాసుకొచ్చారు.బలూచిస్థాన్‌లో చైనా సైనిక ఉనికి కేవలం స్థానిక ప్రజల సమస్య మాత్రమే కాదని, దీనివల్ల భారత్‌కు కూడా ప్రమాదం పొంచి ఉందన్నారు. బలూచిస్థాన్ రక్షణ, తమ దళాల సామర్థ్యాలను బలోపేతం చేయకపోతే దీర్ఘకాలంలో చైనా దళాలు మోహరించే అవకాశముందని, ఇదే జరిగితే భారత్ సరిహద్దులో భద్రతా సవాళ్లు ఊహించని రీతిలో పెరుగుతాయని హెచ్చరించారు. బలూచిస్థాన్ రక్షణకు హానీ కలిగించే ఇలాంటి అపవిత్ర కూటమిని అడ్డుకోవడానికి భారత్, బలూచిస్తాన్ మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు.పాక్‌తో కలిసి చైనా పన్నుతున్న కుయుక్తులను అడ్డుకోవడంలో బలూచిస్థాన్ పూర్తి మద్దతు భారత్‌కే ఉంటుందని మీర్ యార్ బలూచ్ చెప్పడం ముదావహం. అయితే చైనా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడడం ఇదేమీ తొలిసారి కాదు. రెండు రోజుల కిందట చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి.. గతేడాది మేలో జరిగిన భారత్–పాక్ యుద్ధాన్ని ఆపేందుకు చైనా మధ్యవర్తిత్వం వహించిం దంటూ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. 'ఆపరేషన్ సిందూర్ణ సమయంలో పాక్ సైన్యం వాడిన ఆయుధ సామగ్రిలో చైనా సరఫరా చేసినవే ఎక్కువగా ఉన్నాయని, దాని విలువ 81 శాతమని కూడా తేలింది.ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవకాశం వచ్చినప్పుడల్లా భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానంటూ పేర్కొన్న ప్రతీసారి భారత్ ఖండిస్తూనే వచ్చింది. ఇక బ్రహ్మపుత్ర నదిపై 15.27 లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో ప్రపంచంలోనే అతి పెద్ద ఆనకట్టను నిర్మిస్తున్నట్టు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రకటన చేశారు. ఈ ఆనకట్ట వల్ల బ్రహ్మపుత్రలో భారత్ వాటాకు గండిపడడంతో పాటు మన దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు వరద ముప్పు పెరిగే అవకాశముంటుంది.ఈ విషయమై భారత్ గతంలోనే చైనాను హెచ్చరించింది. ఇక మనతో సరిహద్దుల్లో అకారణంగా వైరానికి దిగడం చైనాకు అలవాటే. గతంలో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణే ఇందుకు ఉదాహరణ. అంతేకాదు చైనాకు సరిహద్దు ప్రాంతంగా ఉన్న అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ పదే పదే ప్రచారం చేసుకునే చైనా అందులోని కొన్ని గ్రామాల పేర్లు అనైతికంగా మార్చే ప్రయత్నాలు చేసి అప్రతిష్టను మూటగట్టుకుంది. చైనా తలపెట్టిన ప్రాజెక్టులు, ఆనకట్టలు అన్నీ పొరుగుదేశాల హక్కులను కాలరాసేవే.చైనా ప్రాబల్య కాంక్షవల్ల భారత్ సహా పొరుగు దేశాలన్నీ ఇబ్బందులకు గురవుతున్నాయి. మహామార్గం వన్ రోడ్డు వన్ బెల్ట్ ప్రాజెక్టు పేరిట భూటాన్, నేపాల్, తదితర పొరుగు రాష్ట్రాల్లో భూభాగాలను కాజేసే యత్నాలను చైనా ఇదివరకే ప్రారంభించింది. ఒకవైపు పాకిస్థాన్, మరోవైపు బంగ్లాదేశ్ తమ ధోరణితో ఇబ్బంది కలిగిస్తున్న వేళ తాజాగా చైనా కూడా తోడవ్వడంతో భారత్ జాగ్రత్తగా ఉండాల్సిన అవసరముంది.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ వేణు**



**పెద్దపల్లి:**జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షంచారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపద్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణ కు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందు లు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశు ద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చు ట, స్నానాలు ఆచరించడానికి షవర్స్, స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందు లు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలో ని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 11 లక్షల ఉద్యోగాలే లక్ష్యం

- మొదటి పేజీ తరువాయి

ప్రవేశపెట్టడం ద్వారా భారీగా పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025–26 ఆర్థిక సంవత్సరం నాటికి ఐటీ ఎగుమతులను రూ.3.60 లక్షల కోట్లకు చేర్చడమే కాకుండా.. దాదాపు 11 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ స్థాయి కంపెనీల సీఈఓలతో సమావేశమై హైదరాబాద్‌ను ప్రధాన ఐటీ హబ్‌గా ప్రదర్శించనున్నారు. కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాల్లో పనిచేసే గ్లోబల్ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.వినోద, సాంకేతిక రంగాల కలయికతో 'ఇమేజ్ 2.0' పాలసీని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్



రంగమే కాకుండా యానిమేషన్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్ (ఎఫీశ) విభాగాల్లో తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తుంది. దీనివల్ల కళాత్మక నైపుణ్యం ఉన్న యువతకు హై-స్కిల్ ఉద్యోగాలు లభిస్తాయి. మెటావర్స్, డిజిటల్ కంటెంట్ తయారీలో మరిన్ని స్టార్టప్‌లు వచ్చేలా రాయితీలు కల్పించనున్నారు. కొత్త విధానాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పరిశ్రమల నుంచి నేరుగా నిపుణులను కన్సల్టెంట్లుగా నియమించుకోవాలని నిర్ణయించింది.ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న నైపుణ్య లోటును భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. అంతర్జాతీయ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపడానికి.. పెట్టుబడి ప్రతిపాదనలను వేగంగా ఆమోదించడానికి ఈ నిపుణుల బృందం పని చేస్తుంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ కేవలం సేవల రంగంలోనే కాకుండా.. పరిశోధన మరియు అభివృద్ధి ) విభాగాల్లోనూ అగ్రగామిగా నిలవనుంది. మిషన్ 2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ఈ సరికొత్త ఐటీ పాలసీలు కీలకం కానున్నాయి.

## శాటిలైట్ సాయంతో... సంక్రాంతికి ట్రాఫిక్ క్లియర్....

- మొదటి పేజీ తరువాయి

వాహనం, నంబర్‌ను గుర్తించి, సెన్సార్ల ద్వారా ఆటోమేటిక్‌గా టోల్ ఫీజు కట్ చేస్తారు. ఈ ప్రక్రియ ఎంత వేగంగా జరుగుతుందంటే, కేవలం 3 సెకన్లలోనే ఫాస్టాగ్ స్కాన్ పూర్తవుతుంది. దీని వల్ల నిమిషానికి 20 వాహనాలు ఎటువంటి ఆటంకం లేకుండా ప్లాజాను దాటి వెళ్లే అవకాశం ఉంటుంది. ట్రయల్ రన్‌లో ఎదురైన సవాళ్లు ఏదైనా కొత్త



సాంకేతికతను ప్రవేశ పెట్టినప్పుడు ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు సహజం. పంతంగి వద్ద నిర్వహించిన పరీక్షల్లో కూడా కొన్ని సాంకేతిక లోపాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని వాహనాలు ప్లాజా దాటుతున్నప్పుడు సెన్సార్లు సరిగా స్పందించకపోవడం, టోల్ వసూలు కాకపోవడం వంటి అంశాలను గుర్తించారు. ఈ లోపాలను సరిదిద్దే పనిలో ప్రస్తుతం చీనా×, టోల్‌ప్లాజా సాంకేతిక నిపుణులు నిగ్నమయ్యారు. రాబోయే సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఒక వేళ వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగితే, అదనంగా రెండు బూత్‌లను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అక్కడ హ్యాండ్ గన్ ద్వారా ఫాస్ట్‌గన్‌లను స్కాన్ చేసి ట్రాఫిక్ వేగంగా క్లియర్ చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫాస్టాగ్ విధానం వల్ల పాత నగదు చెల్లింపుల కంటే సమయం ఆదా అవుతున్నప్పటికీ, వాహనాలు గేట్ల వద్ద ఆగాల్సిన వస్తోంది. కానీ శాటిలైట్ ఆధారిత విధానం వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

**జీరో నిరీక్షణ సమయం:** వాహనాలు వేగాన్ని తగ్గించకుండా టోల్ చెల్లింపు పూర్తి చేయవచ్చు.

**ఇంధన ఆదా:** ట్రాఫిక్ జామ్‌లలో ఇంజిన్ ఆన్ చేసి ఉంచడం వల్ల వృథ అయ్యే ఇంధనం ఆదా అవుతుంది.

**పర్యావరణ హితం:** వాహనాల కాలుష్యం తగ్గుతుంది.

**పారదర్శకత:** శాటిలైట్ ట్రాకింగ్ వల్ల టోల్ వసూళ్లలో అక్రమాలకు తావుండదు.

హైదరాబాద్– విజయవాడ హైవేపై ప్రస్తుతం పంతంగి వద్ద మాత్రమే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇది విజయవంతం అయితే దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన టోల్ ప్లాజాల్లో దీనిని విస్తరించనున్నారు.

# జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట...

## అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన హరీష్ రావు

**సిద్దిపేట:**నంగునూర్ మండలం నర్మేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావు శుక్రవారం సందర్శించారు.హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గం పూర్తి స్థాయిలో నూనె ఉత్పత్తిని ప్రారంభించింది. మాజీ సీఎం కేసీఆర్ కలలు నేడు నిజమైన సందర్భంగా చాలా ఆనందంగా ఉంది.. రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది. కరోనా వచ్చిన కూడా కేసీఆర్ రైతు బంధు ఆపలేదు. రైతులకు నీళ్ల బాధ లేకుండా చేసిందు కేసీఆరని అన్నారు. కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేదు.. వ్యవసాయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవస్థ అస్తవ్యస్తమైంది. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 12 గంటలకు మించి రావడం లేదు.. కాంగ్రెస్ యూరియా కోసం యాప్ లు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతుంది.. రేవంత్ రెడ్డి రెండు పంటలకు రైతు బంధు ఎగొట్టాడు. వానకాలం పంట 600 కోట్ల బోనస్ పెండింగ్ పెట్టింది. రెండేళ్లలో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదు, 5 కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని అన్నారు.కావాలని రేవంత్ రెడ్డి రైతుల పై కక్షగట్టి పనిచేస్తున్నాడు. రెండు ఎండ్లలో పంటల బీమా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హస్తం గుర్తు కాస్త మొండి



హస్తం అయింది. కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయిల్ పామ్ మేమే చేసినము అని మొండి వాదన చేస్తున్నారు. 25 మార్చి 2021 లో ఆయిల్ పామ్ ప్యాక్టరీ పెట్టడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. జూన్ 5, 2021లో అశ్వారావు పేట నుండి ఆయిల్ పామ్ మొక్కను తెచ్చి ఇక్కడ నాటము. నేడు జిల్లాలో 14075 ఎకరాల ఆయిల్ పామ్ తోట కొనసాగుతుంది.. నర్మేటలో 65ఎకరాల్లో 300 కోట్లతో 13ఏప్రిల్ 2022లో ఫ్యాక్టరీ శంకుస్థాపన చేశాం. ఇప్పటి వరకు 3500 గేలలను క్రషింగ్ చేస్తున్నాం. సిద్దిపేట కు గోదావరి జలాలు 40 ఏండ్ల కల. సిద్దిపేట జిల్లాలో 8 వేల ఎకరాల నుండి 80 వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పెరిగింది. త్వరలోనే రిఫైనరీ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్ననని అన్నారు. రేవంత్ రెడ్డి దేవుడి మీద ఒట్టు పెట్టీ సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదు. సిద్దిపేట నియోజక వర్గంలో 22వేల మందికి రుణమాఫీ కాలేదు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి ఫ్యాక్టరీ ప్రారంభించడానికి వస్తే బాగుండు.. సిద్దిపేట నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రుణ మాఫీ కావాలని అడుగుతా. 22 వేల మంది రుణ మాఫీ కానీ రైతులతో ఇక్కడ కి వస్తాము. రుణమాఫీ చేసే దాక రైతు లతో ఇక్కడే కూర్చుంటా. కెసిఆర్ కట్టిన వాటిని రేవంత్ రెడ్డి కత్తె రిస్తున్నాడు.. ఉన్న పనులు అపుతున్నాడు. వేలమంది పోలీసులను పెట్టుకొని అశోక్ నగర్ లో రేవంత్ రెడ్డి సినిమా టాకీస్ ప్రారంభానికి పోతున్నాడు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి పోయి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నిన్న దిల్సుఖ్ నగర్ విద్యార్థులు రోడ్ పైకి వచ్చి ధర్నా చేస్తున్నారు.. అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోయి ఇచ్చిన హామీ గురించి చెప్పు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీకి పోవాలని అన్నారు.

## కవితను టార్గెట్ చేసిన కేటీఆర్ టీమ్...

- మొదటి పేజీ తరువాయి

కోసం కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకులతో చేయి కలిపిందని ఆరోపిస్తున్నారు.త్వరలో కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతుందని..ఇప్పటికే రేవంత్ రెడ్డి తో మంతనాలు జరిపిందని.. అందువల్లే భారత రాష్ట్ర సమితి మీద తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తోందని.. కొంతమంది నాయకులు ఆరోపిస్తున్నారు. ఇక మిగతా నాయకులైతే కవితను దారుణంగా తిడుతున్నారు. సోషల్ మీడియాలో.. ప్రధాన మీడియాలో కవితను ప్రశ్నిస్తూ గులాబీ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారంటే వారు ఏ స్థాయిలో అసహనంతో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కవిత లేవనెత్తుతున్నది తనకు జరిగిన అన్యాయం పైన.. తనది ఆస్తుల కోసం పోరాటం కాదని చెబుతూనే ఉంది. అలాంటప్పుడు కేటీఆర్ అనుకూల వ్యక్తులు ఆమెను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం ఏంటి. కవిత సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత అయితే కేసీఆర్ లేకుంటే కేటీఆర్ మీద ఉంటుంది. మధ్యలో ఈ కిరాయి యూట్యూబర్లకు ఏం అవసరం. ఈరోజు బిస్కెట్లు పడేస్తున్నారు కాబట్టి కుక్కల మాదిరిగా తోకలు ఊపుతారు. ఆ తదుపరి ఏం చేస్తారని కవిత వర్గం నాయకులు ప్రశ్నిస్తున్నారు.కవిత కూడా తన సోషల్ మీడియాను బలోపేతం చేసింది. ట్విట్టర్లో కవితక్క అప్డేట్స్ పేరుతో ఒక ఎకౌంటు ఓపెన్ అయింది. అందులో ప్రధానంగా సంతోష్ రావు చేసిన అక్రమాలు.. హరీష్ రావు చేసిన దుర్మార్గాలు ప్రస్తావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి అధికారంలో 10 సంవత్సరాలలో తెలంగాణలో ఏం జరిగింది.. ఏ పథకంలో ఎంత నొక్కారు.. అనే విషయాలను కవితక్క అప్డేట్స్ అనే అకౌంట్ ద్వారా బయటపెడుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి. ఆ పార్టీ అనుకూల కిరాయి సోషల్ మీడియాకు బలమైన సమాధానం చెబుతున్నారు. త్వరలో కవిత రాజకీయ పార్టీపెడుతుంది కాబట్టి.. అది కూడా లాంచనమే కాబట్టి.. కవితక్క వర్సెస్ గులాబీ పార్టీ అన్నట్టుగా పొలిటికల్ వ్యవహారం సాగుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు!

- మొదటి పేజీ తరువాయి

సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టొచ్చన్న అభిప్రా యాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఈ అంశం ఆసక్తికరంగా మారింది. అయితే, దీనిపై కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుం టుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. అయితే, వారాంతాల్లోబడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తే కాదు. 2016లో తొలిసారి అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం బడ్జెట్ను ప్రవేశపెట్టారు. గతంలో ఆదివా రాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలూ ఉన్నాయి. కరోనా సమయంలో (2020), అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012, మే13న ఆదివారం సభజరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు.

## అగ్రి యూనివర్సిటీలో పరీక్ష పత్రాల లీక్

- మొదటి పేజీ తరువాయి

పీజీ వైద్య విద్య పరీక్షల్లో బయటపడిన మెడికల్ స్కాం ఇంకా మరువకముందే, ఇప్పుడు అగ్రికల్చర్ బీఎస్సీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలను వాట్సాప్ ద్వారా ముందుగానే లీక్ చేసి, ఏఐ పెన్లతో రాసిన మోడరన్ స్కాం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఇంత బహిరంగంగా, అక్రమంగా పరీక్షలు జరుగుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంటే, ఈ ప్రభుత్వం ఎందుకు మొద్దు నిద్రలో మునిగి ఉందని నిలదీసారు.మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్ల వ్యవధిలోనే స్కాంలకు చిరునామాగా మారడం దురదృష్టకరం.చివరకు విద్యా సంస్థలు సైతం అవినీతికి కేంద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడు తనానికి, రేవంతు రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనం. రేవంత్ రెడ్డి "కాదేదీ స్కాంకు అనర్హం" అని చెప్పడమే కాకుండా, చేసి చూపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం చేతకాదు, పరీక్షలను సక్రమంగా నిర్వహించడం చేతకాదు..ఇది రేవంత్ మార్క్ ప్రభుత్వ వైఫల్యం. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని బీఆర్ఎస్ పక్షన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మారేడుపల్లి జూనియర్ కళాశాల వద్ద ఆందోళన..

**సికింద్రాబాద్:**మారేడుపల్లి జూనియర్ కళాశాల వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుకుంటున్న వర్షిణి కళాశాల ఆలస్యంగా వచ్చినందుకు ఉపాధ్యాయురాలు మధుర అసభ్యంగా మాట్లాడడంతో మనస్థాపానికి గురయింది. అప్పటికే ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వర్షిని ఇంటికి వెళ్లి ఇంట్లో కుప్పకూలడంతో ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అప్పటికే బ్రెయిన్ డేట్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. దాంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ కూతురుని ఉపాధ్యాయురాలు అసభ్యంగా తిట్టడంతో మనస్థాపాన్ని గురై చనిపోయిందని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.



## ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది

- మొదటి పేజీ తరువాయి


విశ్వాసం కల్పించేలా ప్రభుత్వం పాలసీ రూపొందించిందని, పెద్ద కంపెనీలకు సిఇవోలుగా ఉన్నది.. మన దేశంవాళ్లేనని రేవంత్ పేర్కొన్నారు. పంచాయతీ కావాలా.. నీళ్లు కావాలా.. అని తనని అడిగే.. తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతానని, వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతానని అన్నారు. నీళ్ల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## రైతన్నలకు గుడ్ న్యూస్.. కొత్త పథకాలు ప్రారంభం

- మొదటి పేజీ తరువాయి

యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి 470 బిలియన్



డాలర్స్ వ్యవసాయ రంగం వాటా ఉండేలా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఉందని వెల్లడించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఉత్తమ కళాశాలగా నిలవాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతులకు మహర్దశ వచ్చిందని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్రస్వామి వారి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఫ్యాబ్ సిటీలో సుజన్ మెడికేర్ ఘన ప్రారంభం

**పరిశ్రమలతోనే రాష్ట్ర అభివృద్ధి**

**సీఎం రేవంత్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపల్ పరిధిలోని ఫ్యాబ్ సిటీ, రావిర్యాల ఇండస్ట్రియల్ ఏరియాలో మణీషా గ్రూప్ ఆఫ్ కంపెనీకి చెందిన సుజన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సంస్థ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పరిశ్రమలు స్థాపించేందుకు అవసరమైన మౌలిక వసతులు, అనుకూల విధానాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ఫ్యాబ్ సిటీ వంటి ఇండస్ట్రియల్ హబ్‌లలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వైద్య, ఔషధ రంగాల్లో తెలంగాణ రాష్ట్రానికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, సుజన్ మెడికేర్ వంటి సంస్థలు ఆ గుర్తింపును మరింత పెంచుతాయని అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. వైద్య రంగానికి సంబంధించిన పరిశ్రమలు స్థాపించడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని వివరించారు.సుజన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రారంభంతో రంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి మరింత ఊపందుకుంటుందని, వందలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లిలిపట్నం మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల ఎంపీకొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్:**హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఆర్వీఎం హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ కోసం వచ్చిన వారితో మాట్లాడి వారికి ఎలాంటి వైద్య పరీక్షలు అయిన చేస్తామని అవసరమైన చికిత్స హైదరాబాద్ లో చేయిస్తామని హామీ ఇచ్చారు. తరువాత డాక్టర్ల తో మాట్లాడుతూ హెల్త్ చెకప్ తర్వాత వారికి అవసరమైన మందులు అందించాలని సూచించారు. కంటి చూపుకు సంబంధించి అద్దాలు అవసరమైన వారికి తనే స్వయంగా కంటి అద్దాలు ఇప్పిస్తానని తెలియజేసారు. తరువాత జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని బాగా చదువుకొని లక్ష్యన్ని సాధించాలని సూచించారు.

## నకిలీ విలేఖరుల హల్చల్



**రంగారెడ్డి:**రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం సాయంత్రం నకిలీ విలేఖరులు హల్చల్ చేశారు. మీడియా పేరుతో ఐదు మంది ఓ గ్యాస్ రీఫిలింగ్ దుకాణంలోకి చొరబడి వీడియోలు తీశారు. సదరు వ్యాపారి తస్లీమ్ ను బెదిరించి రూ.లక్ష డిమాండ్ చేశారు. అందుకు ఆమె అంత ఇచ్చుకోలేనని ప్రాధేయపడటంతో రూ.10 వేలకు బేరం కుదిరింది. ఆ డబ్బులు తీసుకువచ్చేందుకు వెళ్లిన ఆమె అనుమానంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. విచారణలో భాగంగా హైదరాబాద్ కు చెందిన శ్రీనివాసరావు, వాణి, స్వప్న, కీర్తి, నాగమల్లేష్ గా గుర్తించారు. ఒకరి నుండి శుభోదయం, మరొకరి నుండి జీకే టీవీ పేరుతో ఉన్న ప్రైవేట్ ఐడి కార్డులు లభించాయి. వ్యాపారిని బెదిరించినందుకు, నకిలీ గుర్తింపు కార్డులుగా అనుమానించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై గోపాలకృష్ణ వివరించారు. వీరి నుండి సెల్ ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు.

### కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం వస్తే
## హామీలపై నిలదీయాలి...

**: ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**



**సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని అర్థమైంది. అందుకే అడ్డూ అదుపు లేనిపాలన సాగిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సూర్యాపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై నిప్పులు చెరిగారు. ఎట్లున్న రాష్ట్రం ఎట్లాయితుందో చూస్తున్నారుకదా. కేసీఆర్ పదేండ్ల పాలనలో ఎంతో అభివృద్ధి జరిగింది. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతో ఆగమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు దోచుకోవడం తప్ప అభివృద్ధి పట్టదని విమర్శించారు. సాగునీరే కాదు తాగు నీరు కూడా సక్కగ ఇస్తలేరు. ఇచ్చిన హామీల మాట దేవుడెరుగు, కేసీఆర్ ఇచ్చినయే అందుత లేవని జనం అంటున్నారని గుర్తు చేశారు. పెంచుతామన్నా పెన్షన్లు ఇంకా ఎన్నడు పెంచి ఇస్తారు? ఆడబిడ్డల పెండ్లిళ్లకు కేసీఆర్ పెట్టిన లక్షతో పాటు తులం బంగారం ఎప్పుడిస్తరు..ఆడపిల్లలకు, మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఎటుపోయినవి ప్రశ్నించారు. ఇప్పుడు జరుగబోయే ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకుని ఓట్లడుగుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెసోళ్లు ఇండ్ల ముందుకు వచ్చినప్పుడు ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపికపట్టుకుంటే వచ్చేది మల్లా కేసీఆర్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడవద్దు, ఐక్యతతో విజయాలు సాధించుకుందామని స్పష్టం చేశారు.

### శంషాబాద్ ఎయిర్పోర్టులో
## 14 కోట్ల గంజాయి పట్టివేత..



హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు శుక్రవారం ఉదయం దాదాపు 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఖతర్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద ఈ గంజాయిని గుర్తించారు. దీని విలువ సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా. పట్టుబడిన ఇద్దరు ప్రయాణికులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇటీవల కాలంలో విదేశాల నుంచి హైడ్రోఫోనిక్ గంజాయి అక్రమ రవాణా పెరగడంతో, డీఆర్ఐ అధికారులు నిఘా పెంచారు.

## మిర్యాలగూడ ఈదులగూడలో ప్రమాదం

**డీసీఎం వ్యాన్ సిమెంట్ ట్యాంకర్‌తో ఢీకొని ముగ్గురు మరణం**



**నల్గొండ:**మిర్యాలగూడ మండలం ఈదులగూడ చౌరస్తా దగ్గర గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంతో ముగ్గురు కూలీలు మరణించారు. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ సిమెంట్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టైల్స్ కూలీలపై పడి ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఆస్పత్రిలో ప్రమాదంతో తీవ్ర గాయాలతో మరో ముగ్గురు కూలీలను మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల పేర్లు ఇంకా తెలియలేదు. వన్ టౌన్ పోలీసులు స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. డీసీఎం డ్రైవర్ వేగంగా వెళ్తూ ప్రమాదానికి కారణమయ్యాడని అనుమానం

# డీలర్ దగ్గరే వాహనాల రిజిస్ట్రేషన్

**హైదరాబాద్ జనవరి 9:**తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. కొత్తగా వ్యక్తిగత వాహనాలను కొనుగోలు చేసే సామాన్యులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వాహనదారులు ప్రాంతీయ రవాణా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. వాహనం కొనుగోలు చేసిన షోరూమ్‌లోనే అంటే డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా నూతన సంస్కరణలను అమల్లోకి తెచ్చారు. కొంతకాలంగా ఆర్టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటేనే అవినీతికి నిలయమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వెళ్లినప్పుడు, అక్కడ ఉండే మధ్యవర్తులు లేదా అధికారులకు ముడుపులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు పెరిగాయి. . ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతేడాది డిసెంబర్ 19న రవాణా శాఖాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా, డీలర్ల వద్దనే నేరుగా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణాశాఖ కమీషన్ ఇలంబర్తి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన విధానాన్ని సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను కేవలం 15 రోజుల్లోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఈ సేవలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. వాస్తవానికి కేంద్ర రోడ్డు రవాణా,




రహదారి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వాహన్, సారథి పోర్టల్ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ విధానం ఇప్పటికే అమలవుతోంది. అయితే తెలంగాణలో ఈ పోర్టల్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో, ప్రజలకు తక్షణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ తాత్కాలిక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేస్తోంది. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం, ఎవరైనా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తే డీలర్ వద్ద కేవలం తాత్కాలిక రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగేది. శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా వాహనాన్ని ఆర్టీఏ కార్యాలయానికి తీసుకెళ్లాల్సి వచ్చేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, అధీకృత డీలర్ వద్దనే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

వాహనదారులు డీలర్ వద్ద సమర్పించాల్సిన పత్రాలు

**వాహన్ ఇన్వాయిస్**

ఫారం-21( విక్రయ ధ్రువీకరణ పత్రం)

ఫారం-22(రోడ్డు అనుకూలత ధ్రువీకరణ)

**బీమా**

కొనుగోలుదారుల చిరునామా ధ్రువీకరణ పత్రం

సదరు వ్యక్తి పేరు మీద మరో వాహనం లేదని తెలిపే డిక్లరేషన్

కొనుగోలుదారుల ఫొటో, సంతకం స్కాన్ కాపీ

వాహనం ఇంజిన్, ఛాసిస్ నంబర్లు ఫొటోలు

రవాణా శాఖ నిర్దేశించే ఇతర అవసరమైన పత్రాలు

ఈ పత్రాలన్నింటినీ డీలర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత రిజిస్టరింగ్ అథరిటీ లేదా అదనపు రిజిస్టరింగ్ అథరిటీ ఆ పత్రాలను నిశితంగా పరిశీలిస్తారు. అన్ని నిబంధనల ప్రకారం ఉంటే దరఖాస్తును ఆమోదిస్తారు. లేని పక్షంలో తిరస్కరించే అధికారం ఉంటుంది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత, వాహనదారులకు రిజిస్ట్రేషన్ పత్రం కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. నమోదు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఆర్సీ కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా కొనుగోలుదారుల చిరునామాకు పంపిస్తారు. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా అవుతుంది. కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది. ఈ సడలింపుల వల్ల ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిబంధనలను కూడా పెట్టింది. డీలర్ల వద్ద ఉన్న వాహనాల నిల్వలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు. వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీవో, డీటీసీ, జేటీసీ, రవాణా కమిషనర్ కూడా అధీకృత డీలర్ల వద్ద తనిఖీలు చేయవచ్చు. తద్వారా నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# మహిళల సేఫ్టీలో తెలంగాణ ఫోర్త్ ప్లే స్

**హైదరాబాద్ జనవరి 9:**దేశంలోనే మహిళలకు బెస్ట్ సిటీగా బెంగళూరు రికార్డు సృష్టించింది. టాప్ సిటీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా 2025 నివేదిక ప్రకారం.. మహిళా సాధికారత, ఉద్యోగ అవకాశాల్లో బెంగళూరు దేశంలోనే నంబర్ 1 నగరంగా నిలిచింది. భద్రతలో మొదటి స్థానంలో చెన్నై ఉండగా.. హైదరాబాద్ నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తం మీద దక్షిణ, పశ్చిమ భారతదేశ నగరాలు మహిళలకు అత్యంత సురక్షతమైన, వృద్ధిని ఇచ్చే ప్రాంతాలుగా తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. తమిళనాడు రాజధాని చెన్నైకి చెందిన అవతార్ గ్రూప్ అనే ప్రముఖ వర్క్‌ప్లేస్ ఇంక్లూజన్ సంస్థ 2025 ఏడాదికి గానూ దేశంలోని వివిధ నగరాలపై.. పలు అంశాలపై అధ్యయనం నిర్వహించింది. ఈ తాజా అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2025లో భారతదేశంలో మహిళలు నివసించడానికి, పనిచేయడానికి అత్యంత అనుకూలమైన నగరంగా కర్ణాటక రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో నిలిచింది. ఈ రిపోర్ట్‌లో మొత్తం దేశంలోని 125 నగరాలను విశ్లేషించి.. సిటీ ఇంక్లూజన్ స్కోర్ (సీఐఎస్) ఆధారంగా ఆయా నగరాలకు అవతార్ గ్రూప్ ర్యాంకులను కేటాయించారు. మొత్తం స్కోరులో 53.29 పాయింట్లతో మొదటి స్థానంలో బెంగళూరు నిలిచింది. ఆ తర్వాత 49.86 పాయింట్లతో చెన్నై రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ -5లో ఉన్న పుణె (46.27).. హైదరాబాద్ (46.04).. ముంబై (44.49) వరుసగా నిలిచాయి. ప్రధానంగా రెండు అంశాల మీద ఆధారపడి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఒకటి సామాజిక భద్రత, జీవన ప్రమాణాలను కొలిచే సోషల్ ఇంక్లూజన్ స్కోర్.. రెండోది ఉద్యోగ అవకాశాలు, పని వాతావరణాన్ని కొలిచే ఇండస్ట్రియల్ ఇంక్లూజన్ స్కోర్. మహిళల భద్రత, ప్రభుత్వ సేవలు, విద్య, ఆరోగ్య సదుపాయాల విషయంలో చెన్నై నగరం దేశంలోనే అగ్రస్థానాన్ని దక్కించుకుంది. అయితే.. బలమైన కార్పొరేట్ వ్యవస్థ, స్టార్టప్‌లు, విస్తృతమైన ఉద్యోగ అవకాశాల కారణంగా బెంగళూరు పారిశ్రామిక విభాగంలో అగ్రస్థానంలో నిలిచి ఓవరాల్‌గా నంబర్ 1 నగరంగా మారింది. హైదరాబాద్, పుణె నగరాలు అటు సామాజిక భద్రతలోనూ.. ఇటు ఉద్యోగ అవకాశాలలోనూ సరైన సమతుల్యతను కలిగి ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది. ఈ




నివేదికలోని మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. టాప్ 10 నగరాల జాబితాలో దక్షిణ భారతదేశం నుంచి.. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం, కోయంబత్తూర్ అనే 5 నగరాలు చోటు దక్కించుకున్నాయి. ఇది దక్షిణ భారత్‌లో మహిళలకు ఉన్న సురక్షతమైన, వృద్ధిదాయకమైన వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి.. గురుగ్రామ్ ఒక్కటే 6వ స్థానంలో నిలిచి టాప్ 10 నగరాల జాబితాలో చేరింది

# పీవీ పేరిట జిల్లా...



**కరీంనగర్, జనవరి 9:**తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలతో కొత్త జిల్లాల డిమాండ్లు ఊపందుకున్నాయి. గతంలో జరిగిన విభజన అశాస్త్రీయమని మంత్రి అనడంతో.. హుజూరాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలని స్థానికులు ఉద్యమిస్తున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జన్మస్థలమైన ఈ ప్రాంతాన్ని ఆయన పేరు మీదనే 'పీవీ నరసింహారావు జిల్లా'గా ఏర్పాటు చేయాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. పరిపాలన ప్రజలకు దగ్గరవ్వాలంటే హుజూరాబాద్ జిల్లా కేంద్రం కావడం అవసరమని నాయకులు స్పష్టం చేశారు. మంత్రి హామీ మేరకు ప్రభుత్వం త్వరలోనే ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని.. దానిని పునర్వ్యవస్థీకరిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ ప్రాంత ప్రజలు తమ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ బాట పట్టారు. రాష్ట్రంలోని మండలాల నుంచి జిల్లాల వరకు విభజన ప్రక్రియ ప్రజల సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందని మంత్రి విమర్శించారు. ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల పరిధిలోకి వెళ్లడం వల్ల పరిపాలన పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఏ ప్రాతిపదికన జిల్లాలను మారుస్తారో అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో.. హుజూరాబాద్ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఈ గడ్డ బిడ్డ కావడంతో.. ఆయన గౌరవార్థం ఈ జిల్లాకు 'పీవీ నరసింహారావు జిల్లా' అని పేరు పెట్టాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి అంబేద్కర్ కూడలి వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సైదాపూర్ క్రాసింగ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి తమ నిరసనను విన్నవించారు. హుజూరాబాద్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాలకు ఇది కీలకమైన వాణిజ్య కేంద్రంగా ఉంది. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని ప్రభుత్వ సేవలు అందేలా జిల్లా హోదా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్నాయి. ప్రజల డిమాండ్ మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులు, జనాభా ప్రాతిపదికన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. హుజూరాబాద్ వంటి ప్రాంతాల్లో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూమి, భవనాల సౌకర్యాలను ప్రభుత్వం సమీక్షించాల్సి ఉంటుంది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం వంటి మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు అవసరమవుతాయి. మంత్రి పొంగులేటి చెప్పినట్లుగా కేబినెట్‌లో చర్చించి.. అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూరాబాద్ ప్రజలు చేస్తున్న డిమాండ్ ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. రాబోయే పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం ఎలా పరిగణనలోకి తీసుకుంటుందో వేచి చూద్దాం.

## రాజేంద్రనగర్ లో రవాణా శాఖ అధికారుల దాడులు

**రంగారెడ్డి:**రాజేంద్రనగర్ ఆరంఘర్ చౌరస్తా వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై రవాణా శాఖ అధికారుల కొరడా ఝుళిపించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నయన్న ఆరోపణలు రావడంతో ఆర్టీయే రంగంలోకి దిగారు. హైదరాబాద్ నుంచి కేరళ, బెంగళూరు, తమిళనాడు, పాండిచ్చేరిలతో పాటు ఏపీకి వెళ్తున్న బస్సులను తనిఖీలు చేసారు. నిబంధనలకు పాతర వేస్తున్న ఐదు బస్సులపై కేసులు నమోదు చేసారు. శుక్రవారం మధ్యాహ్నం వరకు అధికారుల సోదాలు కొనసాగాయి. .

## సంక్రాంతికి ఫ్రీ టోల్ లేదు

**హైదరాబాద్:**సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ మినహాయింపు ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. పండుగ రోజుల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో జనవరి 9 నుంచి 18 వరకు టోల్ ఫ్రీగా ప్రకటించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపీ ఎంపీ సానా సతీశ్ బాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. అయితే ఈ హైవేపై ఉచిత టోఉ కు అనుమతి ఇవ్వలేమని కేంద్రం తెలియజేసినట్లు సమాచారం.

## తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట...




**హైదరాబాద్, జనవరి 9:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌అబశ్రీశ్రీను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది. రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణఅబశ్రీశ్రీను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీక ప్రభుత్వ ఆసుపత్రి...

**: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్, జనవరి 9(స్కైన్యూస్)** నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విశ్వసనీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షణ్ణంగా పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు, తన స్వంత నిధులతో అందిస్తున్న యెన్నం హెల్త్ కిట్ ను మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి అంటే కేవలం చికిత్స అందించే కేంద్రం మాత్రమే కాకుండా ప్రజల నమ్మకానికి, భరోసాకు ప్రతీకగా నిలవాలని అన్నారు. అందుకే ఆసుపత్రిలో మౌలిక వసతుల అభివృద్ధి, అత్యాధునిక వైద్య పరికరాల సమకూర్పు, ప్రత్యేక వైద్య విభాగాల విస్తరణతో పాటు తగిన సంఖ్యలో వైద్యులు,





సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్ర కార్యాచరణ అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలు, సాధారణ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులో నాణ్యమైన వైద్యం పొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఆ దిశగా మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రభుత్వ అనుమతులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే అసలైన అభివృద్ధి అని, వైద్య రంగంలో తీసుకునే ప్రతి నిర్ణయం భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలను నిర్ణయిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జగం రాఘవేంధర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, హెచ్ ఓ డి డాక్టర్ మాధవి, స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి...

**క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలి**

**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కై న్యూస్)** గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి కప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు అన్నారు శుక్రవారం సీఎం కప్ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ప్రత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల వైపు దృష్టి సారించేలా వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు విద్యార్థులు కేవలం విద్యా కే పరిమితం కాకుండా క్రీడలను కూడా తమ జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక ధృఢత్వం ఏర్పడడమే కాకుండా వ్యక్తిత్వ వికాసం



పెంపొందుతుందని పట్టుదలతో గెలుపు కోసం ప్రయత్నిస్తే విజయం సాధించడం సునాయాసం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని క్రీడలలో కూడా రాణించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సమస్యలను పరిష్కరిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతూనే క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు గత రెండు సంవత్సరాలుగా సీఎం క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్ ఇంటర్మీడియట్ 13 అధికారినాగేశ్వరరావ్ ఏజీఎఫ్ కార్యదర్శి నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాజీ కౌన్సిలర్లు సునీంద్ర నిజాం జక్కా రాజ్ కుమార్ రెడ్డి తోపాటు వంకేశ్వరం నిరంజన్ వ్యాయామ ఉపాధ్యాయులు సామా రమేష్ సుభాషిని వెంకటేష్ తో పాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పుర ప్రముఖులు పాల్గొన్నారు

## హెూమంలో పాల్గొన్న డీకే అరుణ



**జోగులాంబ గద్వాల, జనవరి 9(స్కై న్యూస్):** జిల్లా కేంద్రంలోని సంబరాల గ్రౌండ్లో గత ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ కాలచక్రం విశ్వశాంతి మహా యాగాలకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు తండోపతండాలుగా వచ్చి యాగాన్ని దర్శిస్తున్నారు. శుక్రవారం ఉదయం విశేష చండి శుక్ర గ్రహ హెూమాలు సాయంత్రం శ్రీ చండీ అమ్మవారికి విశేష కోటి కుంకుమార్చన శ్రీకృష్ణ కాలచక్ర యంత్ర లక్ష్య దీపోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సత్య రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ తిమ్మారెడ్డి రంగారెడ్డి దంపతులు హెూమంలో పాల్గొని హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగావిశ్వశాంతి హెూమానికి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ కాలచక్రం శ్రీకృష్ణ స్వరూపానంద స్వామీజీ ఆశీస్సులు అందుకున్నారు.

## నందిన్నె గ్రామం నుంచి తిరుమల తిరుపతి కి భక్తులు పాదయాత్ర



**జోగులాంబ గద్వాల, జనవరి 9(స్కై న్యూస్):** కే.టి.దొడ్డి మండలం నందిన్నె గ్రామం నుంచి ప్రతి సంవత్సరం కూడా తిరుపతి కి పాదయాత్ర వెళ్లడం జరుగుతుంది.నందిన్నె గ్రామం నుంచి దాదాపు 30 మంది భక్తులు గద్వాల్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నందిన్నె ప్రకాష్ రావు విజయేంద్రరావ్ ఆయ్య ఆధ్వర్యంలో... ఈ సంవత్సరం కూడా తిరుపతి కి పాదయాత్ర వెళ్లడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని గద్వాల మాజీ మార్కెట్ చైర్మన్ నందిన్నె ప్రకాష్ రావు పూజ కార్యక్రమం చేసి ప్రారంభించడం జరిగింది.

# ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి...

**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కై న్యూస్)** బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి 70వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15న షాద్ నగర్ లో నిర్వహించే బహుజనుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేసేందుకు బీఎస్పీ ఆధ్వర్యంలో చలో షాద్నగర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ ఈ కళ్యాణ్ వివరించారు శుక్రవారం జిల్లా కేంద్రంలో కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులపై జరుగుతున్న దురాగతాలను నిరసిస్తూ బీఎస్పీ అధినేత్రి మాయావతి 20 సంవత్సరాల వయసులోనే ఇంటిని వదిలిపెట్టి వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేస్తూ 50 సంవత్సరాలకు పైగా బహుజనుల కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీని విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్తున్నారని కొనియాడారు. బహుజన మహనీయుల ఫోటోలతో దేశమంతా పర్యటిస్తూ పార్టీని జాతీయ పార్టీగా గుర్తింపు తీసుకురావడం జరిగిందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో బహుజనులపై జరుగుతున్న దాడులు హత్యలు, హత్యాచారాలు కుల వివక్షతకు వ్యతిరేకంగా 15 నిర్వహించే ఆత్మకూరువసభను విజయవంతం చేయాలని కోరారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో కోదాడలో కర్ల రాజేష్ లాక్ అప్డేట్ జై భీమ్ సినిమాకు ఏ విధంగా తీసుకుని విధంగా జరిగిందని సూర్యాపేటలో మాల కులస్తులను ఆధిపత్య కులాల వారు దాడి చేయడం దుర్మార్గమన్నారు ఉమ్మడి జిల్లాలోని భూత్పూర్ మూసాపేట మండలాలలో బాలికలను అత్యాచారి చేసి హత్య చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు రెండు రోజుల క్రితం సిద్దిపేటలో ప్రేమించిన పాపానికి ఆత్మహత్య



చేసుకోవడం జరిగిందని ఇలాంటి సంఘటనలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతినిత్యం ఏదో ప్రాంతంలో జరుగుతున్న పాలకులు నిర్లక్ష్యం చేయడం దారుణమని విరుచుకుపడ్డారు. షాద్నగర్ పోలీస్ స్టేషన్లో గత కొన్ని రోజుల క్రితం ఒక మహిళను అమానుషంగా చిత్రహింసలకు గురి చేయడం జరిగిందని ఇలాంటి సంఘటనలను నిరసిస్తూ ఆత్మగౌరవసభను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి బహుజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి శ్రీను అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్ వార్డు సభ్యులు ఆలేటి శివ కూర నరేష్ బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వివిధ మండలాల అధ్యక్షులు బాలనాగులు శంకర్ పట్టణ అధ్యక్షుడు మధు నాయకులు శివకృష్ణ రాముడు రాజు శ్రీకాంత్ శేఖర్ రమేష్ వెంకటేష్ నాగరాజు చిరంజీవి మొగులాల్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

**జోగులాంబ గద్వాల, జనవరి 9(స్కై న్యూస్):** తెలంగాణ ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షమ అధికారిని నుషిత హాజరై తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం కొత్త విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ ను కోరారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షమ అధికారిని విద్యార్థులు



శాలువా పక్కనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అతి కుర్ రెహమాన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించాలి....

చిన్న చింతకుంట మండలం పర్దిపూర్ గ్రామంలో అంబేద్కర్ భవనం కొరకు స్థలం కేటాయించాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తాసిల్దార్ కార్యాలయం ముందు నాయబ్ తహసీల్దార్ ఎస్ చంద్రశేఖర్ కి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోప్య నాయక్ తాండ సర్పంచ్ రాములు,



సంఘం ఉపాధ్యక్షుడు బిక్కి మైబు వారు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. భవనాన్ని నిర్మించుటకు గ్రామ పరిధిలోని 76 ఈ సర్వే లో ఉన్న ప్రభుత్వ భూమిని అంబేద్కర్ భవనానికి తక్షణమే కేటాయించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్, సహాయ కార్యదర్శి రాజేష్, కోశాధికారి భాస్కర్, బాలరాజు, పెద్దలు హనుమంత్, ఆనంద్, యాదగిరి, సాయిలు, ఎర్రన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు మారిన మారని జీవితాలు

**కూటి కోసం పాత ఇనుప సామాన్ల నిర్వహణనే జీవనాధారం**

**దీనమైన స్థితిలో జీవిస్తున్న ముస్లిం మైనార్టీలు**

**సచార్ కమిటీ సూచనలను పాటించని ప్రభుత్వాలు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 9 :-** దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్న నేటికి తినడానికి తిండి, ఉండడానికి గూడు కట్టుకోవడానికి బట్టలు లేక దయనీయమైన స్థితిలో ముస్లిం మైనార్టీలు జీవిస్తున్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ ఇండియా, గ్లోబల్ లైజేషన్ అంటూ ప్రపంచ దేశాల ముందు మన పాలకులు ప్రగల్భాలు పలుకుతున్నారు ఏడు దశాబ్దాల నుంచి ఎంతో మంది పాలకులు మారిన మా బ్రతుకల్లో వెలుగులు రాలేదని ముస్లిం మైనార్టీలు తెలుపుతున్నారు.ముస్లింల బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు దీనమైన స్థితిలో ముస్లింలు



జీవిస్తున్నారు ప్రతిరోజు బ్రతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ జీవనం గడుపుతున్నారు పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాలను సంచరించడం వల్ల పిల్లలు చదువుకు దూరంగా ఉంటున్నారు ముస్లింల స్థితిగతులపై 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం జస్టిస్ రంజీదార్ సచార్ కమిటీని నియమించింది సచార్ కమిటీ అప్పటి ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది ముస్లింలు ఎస్సీ, ఎస్టీ కులాల కంటే దారుణంగా జీవనం గడుపుతున్నారు ప్రధానంగా బాల్య దశ(6-14)లో పిల్లలు విద్యకు దూరంగా ఉంటున్నారు ప్రభుత్వ ఉద్యోగాలలో చాలా వెనకబడి ఉన్నారు ఆర్థికంగా, సామాజికంగా ముస్లింలు చాలా వెనకబడి ఉన్నారాని ప్రభుత్వానికి తెలిపింది ముస్లిం సమాజం విద్యకు చాలా దూరంగా ఉందన్నారు అక్షరాస్యత శాతాని పెంచాలని తెలిపింది సచార్ కమిటీ సూచనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికి కూడా అమలు చేయలేదు ఈ కార్యక్రమంలో రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎండీ అబ్దుల్ హుస్సేన్ అనే ముస్లిం మైనార్టీ వ్యక్తి గత 20 ఏళ్లుగా పాత ఇనుప సామాన్లు అమ్ముతూ కుటుంబాన్ని పోషించి కాలం వెల్లడిస్తున్నారు 20 ఏళ్లుగా పాత ఇనుప సామాన్లు అమ్ముతూ కాలం గడుపుతున్న నేటి ప్రపంచీకరణ క్రమంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు ఓవైపు సభలు సమావేశాలలో గొప్పలు చెప్పుకుంటుంటే క్షత్రస్థాయిలో పరిశీలిస్తే మాత్రం పేదల బ్రతుకులు ఏమి మారలేదు ఈ దేశంలో దళితుల కంటే ముస్లిం మైనార్టీలు మరింత పేదరికంలో బ్రతుకుతున్నాము.

# షాద్ నగర్ డిసిపిగా బాధ్యతలు చేపట్టిన సి.హెచ్. శిరీష

**నందిగామ పోలీస్ స్టేషన్ లో తాత్కాలిక కార్యాలయం**






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి) అధికారిగా నూతనంగా సిహెచ్ శిరీష శుక్రవారం లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ పై అంతస్తులు డిసిపి కార్యాలయం ఏర్పాటు చేశారు షాద్ నగర్ ఏసిపి లక్ష్మనారాయణ ఆధ్వర్యంలో షాద్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, కొత్తూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సయ్య, కేశంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి, షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, షాద్ నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు సుశీల, శ్రీకాంత్, రవీందర్ నాయక్, విజయ్ కుమార్ తదితరులు టీసీపీకి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు

# రోడ్డు భద్రతపై మహిళలకు అవగాహన

**నారాయణపేట జనవరి 9:(స్కైన్యూస్)** రోడ్డు భద్రత నియమాలపై శుక్రవారం దామరగిద్ద మండ లం లోని బాపన్ పల్లి గ్రామం లో జిల్లా న్యాయ సేవ అధికా ర సంస్థ ప్యారా లీగల్ వాలెం టిర్ షాలిని మహిళల కు అవగాహనకల్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడు తు రోడ్డుపై ప్రయాణించే వారందరూ రవాణ శాఖ యొక్క జాగ్రత్తలు పై. అవ



గాహనా కల్గి ఉండాలి అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారే బైకు నడపాలని అది కూడా ఆర్టీవో ఆఫీస్ జారీ చేసిన లైసెన్స్ లేదా లెర్నింగ్ ఉన్నాచో వాహనాలు నడపాలన్నారు. లేనియెడల జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందనీ తెలిపారు. తప్పకుండ హెల్మె ట్ ధరించాలని, ఒక్కరూ వెళ్తే ఒక్కరికి ఇద్దరూ ప్రయాణం చేస్తే ఇద్దరికీ హెల్మెట్ తప్పనిస రిగా ఉండాలన్నారు. ఎవరైనా గాని మైనర్ కు బైకు ఇచ్చిన ట్టు అయితే ఇచ్చిన వారికి బైకు నడిపిన వారికి ఇద్దరి పైన చట్టారిత్య నేరమెనని హెచ్చరించారు. వాహనాలను నడిపేవారు పై జాగ్రత్తలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మహిళ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నా రు.

వార్తాతరంగాలు

శనివారం 10 జనవరి 2026

## శ్రీ సాయి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నారాయణపేట జనవరి 9: (స్కైన్యూస్)** నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్ లో ప్రీ ప్రైమరీ చిన్నారులు శుక్ర వారం ముందస్తు సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారి టీచర్స్ కొత్త బియ్యం,బెల్లం,పాలు, డ్రై ఫ్రూట్స్ తో సంక్రాంతి పొంగలి తయారు చేసి చిన్నారులకు వితరణ చేశారు.అనంతరం గాలిపటాలు ఎగురవేశా రు.సంక్రాంతి పాటలకు నృత్యాలు చేశారు.విద్యార్థుల హరిదాసుల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నా యి. బాల బాలికలు రంగు రంగుల కొత్త బట్టలు ధరించి కోలాహలం చేస్తూ ఆనందం గా గడిపారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ సాయిలీల,అమీనా,హెచ్.నర్సింహా,సుమ,శ్రావణి,మాధవి,సుమలత,అనసూయ,లక్ష్మ,సోనీ,శివలీల తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సిఎంఆర్ షాపింగ్ మాల్ బారికేడ్ల అందజేత




**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చారిత్రాత్మక దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సి ఎం ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం 14 భారీకేడ్లని బహుకరించింది శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆధ్యాత్మికవేత్త బక్కని నరసింహులు ఆధ్వర్యంలో మేనేజర్ శివశంకర్, మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ బారికేడ్లను ఆలయానికి అప్పచెప్పారు ఈ సందర్భంగా అర్చకులు వారిని సత్కరించి ఆశీస్సులు అందజేశారు ఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ధన్యవాదాలు తెలిపారు గతంలో 20 భారీకేడ్లు ఇవ్వడం జరిగిందని మళ్లీ 14 భారీకేడ్లు అదనంగా ఇవ్వడం సంతోషకరమని మాజీ ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో భూపాల్ ఓగ్గు కిషోర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్...



**జోగులాంబ గద్వాల, జనవరి 9 (స్కై న్యూస్):**నీట్ ప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిపాదిత కళాశాలల కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.మే నెలలో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం గద్వాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అదనపు ఎస్పి శంకర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలుగా ఈ కళాశాలల భవనాలను ప్రతిపాదించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కళాశాలల్లో తరగతి గదులు, నీటి వసతి, విద్యుత్, సీసీ టీవీ కెమెరాల పరిస్థితి, ఇతరత్రా సౌకర్యాలపై సంబంధిత కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టర్ మాట్లాడారు. అదనపు ఎస్పి శంకర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీట్ ప్రవేశ పరీక్ష సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా విద్యా శాఖ అధికారి విజయలక్ష్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు రవాణా వ్యవస్థ ట్రాఫిక్ నియమాలు జాగ్రత్తలు...



**నారాయణపేట జనవరి 9( స్కై న్యూస్)** దామరగిద్ద మండలం లోని బాపన్ పల్లి గ్రామంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలెంటర్ షాలిని రోడ్డుపై ప్రయాణించే వారందరూ రవాణ శాఖ యొక్క జాగ్రత్తలు పై. అవగాహనా కల్గి ఉండాలి అనగా 18 సంవత్సరాలు నిండిన వారే బైకు నడపాలని అది కూడా ఆర్టీవో ఆఫీస్ జారీ చేసిన లైసెన్స్ లేదా లెర్నింగ్ ఉన్నాచో వాహనాలు నడపాలి. లేనియెడల జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది. తప్పకుండ హెల్మెట్ ధరించాలి, ఒక్కరూ వెళ్తే ఒక్కరికి ఇద్దరూ ప్రయాణం చేస్తే ఇద్దరికీ హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి. ఎవరైనా గాని మైనర్ కు బైకు ఇచ్చినట్టు అయితే ఇచ్చిన వారికి బైకు నడిపిన వారికి ఇద్దరి పైన చట్టారిత్య నేరం రుజువు అయితుంది. కావున వాహనాలను నడిపేవారు పై జాగ్రత్తలను పాటించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కు మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి ఆహ్వానం



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని వెంకీర్యాల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ సందర్భంగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ని షాద్ నగర్ లోని వారి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరీ బాధ్యత

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జనవరి 9: (స్కైన్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పి.డాక్టర్ వినీత్ అన్నారు.నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం రోడ్డు భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఆర్ టి ఎ సభ్యుడు పి.రాజు,డి టి ఓ అ మెగా గాంధీ తో కలిసి పంపిణీ చేశారు. రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ జోన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు "గో స్లో", సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదు, రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదు అనే స్లోగన్లతో రూపొందించిన మొత్తం 18 రోడ్డు భద్రత సూచికల బోర్డులు ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ




బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాఠశా లలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాల ను నడపాలని సూచించారు. ఈ విలువైన సూచిక బోర్డులను అందించిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.మొదటగా జిల్లా కేంద్రంలో ఈ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయ మని, తదుపరి జిల్లా వ్యాప్తం గా అన్ని పాఠశాలలు, కళాశా లలు మరియు ప్రధాన రహ దారుల వద్ద ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులకు రోడ్డు భద్ర తపై అవగాహన కల్పించాలని సూచించారు. నేటి బాలలే భావి భారత పౌరులని, అలాంటి విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీ సులు,రవాణా శాఖ సమన్వ యంతో ఈ చర్యలు చేపట్టిన ట్లు పేర్కొన్నారు.అలాగే రోడ్డు నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. జిల్లా రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఆకాం క్షంచారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నుంచి చేగూరు వరకు రూ.19.40 కోట్లతో రహదారి పనులను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 9:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం నుంచి చేగూరు వరకు రెండు లైన్ల రహదారిని రూ. 19.40 కోట్లతో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు ఫరూక్ నగర్ మంచి బుగ్గోని గూడా చంద్రాయన గుట్ట నుంచి మామిడిపల్లికి అనుసందానంగా చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో దయనీయంగా మారిన రహదారులకు కాంగ్రెస్ మార్కు కలర్ ఇచ్చి అద్భుతంగా తయారు చేయబోతున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ప్రజలు అంచనా వేయాలని సూచించారు రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రానున్న మూడు సంవత్సరాలలో మరింత వేగంగా పనులు చేపడతామని ఆయన వెల్లడించారు వ్యవసాయ గ్రామాలైన వీర్లపల్లి, చేగూరు, అప్పారెడ్డి గూడ లాంటి



గ్రామాలకు రవాణా వ్యవస్థ ఎంతో అవసరమని, దానిని దృష్టిలో పెట్టుకొని ఈ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని వెల్లడించారు అధికారులు కూడా ఈ రహదారి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు అయితే ఇది రెండు లైన్ల రోడ్డు కాబట్టి విస్తరణకు గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజమని గతంలో ఉన్నవాళ్లు




ఏం చేశారో ప్రస్తుత పాలకులు ఏం చేస్తున్నారో ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు ప్రజలు ప్రగతి పనులకే తప్ప ప్రలోభాలకు తలవంచకూడదని ఆయన అన్నారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సాధించుకోవాలని సూచించారు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందుల కోసం లిపిని సృష్టించిన లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**జోగులాంబ గద్వాల, జనవరి 8 (స్కై న్యూస్):** అంధ విద్యార్థులు అక్షరమే ఆయుధంగా మలిచి, లూయిస్ స్ఫూర్తితో జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జనవరి 4న అంధుల మార్గదర్శి లూయిస్ బ్రెయిలీ పుట్టినరోజు సందర్భంగా 217వ జయంతినీ గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో ఉన్న లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు బ్రెయిలీ లిపిని కనిపెట్టారన్నారు. గద్వాలలో ఇద్దరు విద్యార్థులతో 1993 లో ఈ పాఠశాల ఏర్పాటు చేయగా ప్రస్తుతం వందకు పైగా విద్యార్థులు ఇక్కడ చదువుతుండడం సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో చదివిన 50 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. ఎలాంటి సాంకేతికత లేని 200 ఏళ్ల కిందటే లూయిస్ విద్య ప్రాముఖ్యతను గుర్తించి లిపిని కనిపెట్టడం వలన నేడు ప్రపంచవ్యాప్తంగా అతనిని స్మరించుకుంటున్నామన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షమానికి అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య, ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లను వినియోగించుకోవాలన్నారు. అంధులు ఎన్నికల్లో ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంధులు రహదారి దాటేటప్పుడు ఇబ్బంది పడకుండా సెన్సార్లతో కూడిన సాంకేతికతను వినియోగించి రహదారుల నిర్మాణం కూడా అక్కడక్కడ జరుగుతోందన్నారు. యుడిఐడి కార్డులు మంజూరు చేయడంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల గద్వాల మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన



పాఠశాల పూర్వ విద్యార్థి శివకుమార్ ను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం అధికారులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, డీఈవో విజయలక్ష్మ, పాఠశాల కార్యదర్శి రంగన్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత డబుల్ బెడ్రూమ్స్ పంపిణీకి పనులు పూర్తి చేయాలి...

**జోగులాంబ గద్వాల, జనవరి 9(స్కై న్యూస్):**గద్వాలలో రెండో విడత రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాలలో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాలను, కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో రెండు పడక గదుల ఇండ్లు మంజూరై గృహప్రవేశం చేసి నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరిగిందన్నారు. ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రెండో విడతలో డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరలోనే కేటాయించడం జరుగుతుందన్నారు. రెండు పడక గదుల ఇండ్ల వద్ద మిగిలి ఉన్న విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాల పనులు కూడా పూర్తి కావస్తుండడంతో ఈనెల 19న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయం కూడా ఇక్కడికి సమీపంలోనే ఏర్పాటు కానుండడంతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కళాశాల భవన



నిర్మాణ మ్యాపును పరిశీలించి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కళాశాల వద్ద సిసి రహదారి, ఇతర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు పరిశీలించారు. నిబంధనల ప్రకారం 5 ఎకరాల స్థలాన్ని విద్యాలయానికి కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి సంబంధిత అధికారులు గద్వాలకు వచ్చి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వచ్చే విద్యా సంవత్సరంలో తాత్కాలికంగా గద్వాల కేజీబీవీ లో తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మనారాయణ, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ వేణుగోపాల్, ఏఈ రహీం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేకే కృష్ణ ఔదార్యం
# కస్తుర్బా విద్యార్థులకు సౌకర్యం

**లాల్ పహడ్ కస్తుర్బా పాఠశాలలో డైనింగ్ హాల్ కోసం భూమి పూజ**








**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా జిల్లెడ చౌదరి గూడెం మండలం తుంపల్లి పరిధిలోని లాల్పహాడ్ లో గల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన విద్య పొందడమే కాకుండా సరైన మౌలిక వసతుల మధ్య విద్యను కొనసాగించాలన్న ఉద్దేశంతోనే మధ్యాహ్న భోజనం ఆరుబయట కాకుండా డైనింగ్ హాల్లో తినే విధంగా సామాజిక సేవకుడు కేకే కృష్ణ తన ఔదార్యం చాటుకొనే డైనింగ్ హాలు కోసం భూమి పూజ చేశారు శుక్రవారం కేజీబీ ప్రత్యేక అధికారిణి రాఘుసుధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఇటీవల తెలుసుకొని వెంటనే పాఠశాల భవనం ముందు భాగంలో హాలు ఏర్పాటు హామీ ఇచ్చారు వెంటనే ప్రారంభించి కేకే కృష్ణ మాట్లాడుతూ జనవరి 26 వరకు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు అంతేకాకుండా సౌండ్ సిస్టం బాగా లేకపోవడానికి గమనించిన వెంటనే 35వేల రూపాయల విలువ గల మైక్ సిస్టం అందించినట్లు తెలిపారు అదేవిధంగా పదవ తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థినికి 20వేల రూపాయల బహుమతితోపాటు వారి ఉన్నత చదువుల కోసం సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు అంతేకాకుండా రోడ్డు పక్కనే ఉన్న కస్తూర్బా పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చిన సమయంలో కూర్చోవడానికి వీలుగా షెడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు పాఠశాలలో ఉన్న సమయంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తుంపల్లి సర్పంచ్ రామచంద్రయ్య తెలిపారు రాత్రి వేళలో పోలీసులు గస్తీ నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో రాణించాలని సూచించారు భవిష్యత్తులో అమెరికా లాంటి దేశాలతో పోటీపడే విధంగా పరిస్థితులు ఉంటాయని అందరూ ఉన్నతమైన చదువులు బాధ్యతగా చదువుకోవాలని సూచించారు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిణి రాఘుసుధ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొన్నారు సాంప్రదాయ పాటలకు పాఠశాల ఆవరణలో నృత్యాలు చేశారు కార్యక్రమంలో సర్పంచ్లు జాకారం చంద్రశేఖర్, పీర్జాపూర్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, గుట్ట రాజు, అక్రమ్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవినీతికి ఆస్కారంలేదనే విబి జి రాం జి పై కాంగ్రెస్ అక్కసు

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ**



**నారాయణపేట జనవరి 9: (స్కైన్యూస్)** కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన విబీ జి రాం జీ పతకం లో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా చట్టం తీసుకువచ్చిందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది,జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. అవినీతికి అలవాటు పడిన కాంగ్రెస్ వీబి జి రాం జీ పథకంలో అవినీతికి ఆస్కారం లేకపోవడంతో ఆపార్టీ నాయకులుగగ్గోలు పెడుతున్నారని విమర్శిం చారు. ఇదివరకు ఉన్న ఉపాధి హామీ పథకం కు ఎలాంటి చట్టబద్ధత లేదని ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోడీ పథకానికి చట్ట బద్దత తీసుకు రావడమే కాకుండా పనిది నాలు వంద నుంచి125 రోజు లకు పెంచడం జరిగింద న్నారు. కానీ అవినీతికి తావు లేకపోవడంతో పేద కూలీలకు ఉపాధి అందకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటూ దుష్ప్రచా రం చేస్తోందని మండిపడ్డారు. అంతే కాకుండా కూలీ డబ్బు లు ఇప్పుడు ఎలాంటి అవినీ తికి తావు లేకుండా నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తా రని అన్నారు.అలాగే సోషల్ ఆడిట్ గ్రామ పంచాయతీలకు అప్పగించింది అని తెలిపారు. ఇంత సులువైన పథకం రూపొందిస్తే కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తున్న దని ప్రజలు నమ్మొద్దని కాంగ్రె స్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల ని కోరారు.

# మినిస్టీయల్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక...



**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కైన్యూస్)** వైద్యశాఖలో మినిస్ట్రీయల్ ఫోరం నూతన కమిటీని శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న మినిస్ట్రీ రియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన కమిటీలో జిల్లా అధ్యక్షులుగా సుదర్శన్ కార్యదర్శిగా విజయేందర్ కోశాధికారిగా నదీప్ సుల్తాన్ అసోసియేట్ అధ్యక్షులుగా భరత్ కుమార్ ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య హరికృష్ణ వెంకటేశ్వర రెడ్డి మహిళా ఉపాధ్యక్షులుగా అవని పార్వతమ్మ ఉప కార్యదర్శిగా వెంకటేష్ జ్ఞానేశ్వర్ అన్వర్ బేగం ప్రియాంక నిర్వహణ కమిటీ కార్యదర్శిగా నాగయ్య సాంస్కృతిక కార్యదర్శిగా చెన్నకేశవ తో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా కృష్ణయ్యను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు కమిటీ పని చేస్తుందని. తమ పరిధిలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఒకేరోజు 23 డెలివరీలు....

**స్త్రీ వైద్య నిపుణులను, మిడ్ వైఫరీ నర్సింగ్ అధికారుల కృషి..**

**మేటర్నిటీ సిబ్బందిని అభినందించిన అధికారులు...**

**డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్**



**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కై న్యూస్)** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మెటర్నిటీ విభాగం స్త్రీ వైద్య నిపుణులు, వైద్యులు,మిడ్ వైఫరీలు, నర్సింగ్ అధికారులు సంయుక్తంగా శుక్రవారం 24 గంటల పరిధిలో ఒకేరోజు 23 డెలివరీలు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గర్భవతులకు డెలివరీ సేవలు సుఖప్రసవాలు నిర్వహించినట్లు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమా,డాక్టర్ సుప్రియ,అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సౌమ్య డాక్టర్ కవిత వైద్యుల బృందం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ప్రతిరోజు నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి వస్తున్న గర్భవతులకు గర్భిణీ పరీక్షలు మరియు ప్రసవానికి వచ్చిన గర్భవతులకు సాధారణంగా మరియు సిజేరియన్ డెలివరీలు 24 గంటల పాటు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో గురువారం రోజు 24 గంటల సమయంలో 23 డెలివరీలు వైద్య బృందం సహాయంతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇందులో 12 సాధారణ ప్రసవాలు 11 అత్యవసర ఎంపిక చేసిన సిజరిన్ డెలివరీలు వైద్యులు, మెడ్ వైఫరీ నర్సింగ్ అధికారులు చేశారని ఆయన తెలిపారు వీరి కృషికి అభినందనీయమని పలువురు ప్రశంసించారు విధి నిర్వహణలో ఉన్న స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ అమ్రిన్ షరీఫ్, డాక్టర్ గంటి శృతి, డాక్టర్ సనా ఫాతిమా, డాక్టర్ కవిత లను ప్రత్యేకంగా అభినందించారు. ఆస్పత్రిలో డెలివరీలు సాధారణంగా చేయుటకు ప్రత్యేక శిక్షణ పొందిన 9 మంది మిడ్ వైఫరీ నర్సింగ్ అధికారులు ఉన్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో ఫిట్స్,బిపి, షుగర్, వచ్చిన గర్భిణీలను గుర్తించి ప్రత్యేకంగా ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదటి,రెండు ప్రసవాలు సిజేరియన్ అయినవారికి ప్రత్యేకంగా ఎంపిక చేసి సిజేరియన్ డెలివరీలు ఆసుపత్రిలో చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల 400పై గాడెలివరీ లు అవుతున్నట్లు తెలిపారు. ప్రసవం అనంతరం బాలింతలను 102 అంబులెన్స్ లో ఇంటికి పంపిస్తున్నట్లు తెలిపారు. నవజాత శిశువులకు ప్రత్యేకంగా చిన్న పిల్లల వైద్య నిపుణులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య, డాక్టర్ శిరీష,డాక్టర్ శ్రావణి, డాక్టర్ నికిత,డాక్టర్ సాత్విక, డాక్టర్ మౌనిక ,డాక్టర్ కావ్య అనస్థీయా వైద్యులు, నర్సింగ్ అధికారులు సువేద ,ప్రసన్న, రూప,పద్మ, చంద్రకళ, సంగీత, పద్మావతి,రేణుక,జరీనా, శివలీల,రేవతి,గౌతమి,కమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతతో వ్యవహరించాలి..

**ప్రాణాలను కాపాడుకునేందుకు హెల్మెట్ ధరించాలి**





**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కైన్యూస్)** ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తాలూకా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి భద్రతా మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన ర్యాలీని వారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాలను కాపాడుకోవచ్చు అని వివరించారు. యువత ట్రాఫిక్ నియమాల గురించి తెలుసుకొని వాటిని పాటించడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో డిఎస్పి బుర్రి శ్రీనివాస్ బాలు నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ఆర్టిఏ డైరెక్టర్ గోపాల్ రెడ్డి తో పాటు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి...



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 25000 నోట్ బుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల ఆర్థిక సాయంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు మేము కూడా ఇదే పాఠశాలలో చదివి ఈ విధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన నాగిళ్ల భవాని ప్రసాద్ ఫరూక్నగర్ మండలాధ్యక్షులు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, బుక్స్ కమిటీ కో- కన్వీనర్ మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్, మండల కోశాధికారి యశ్వంత్ రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజశేఖర్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థి మిట్ట రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజాపాలన....

**పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ జనవరి 9( స్కై న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాల కతీతంగా అందించి ప్రజా పాలన అందించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ తాడూర్ తెలకపల్లి మండల పరిధిలో 217 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 100 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు అర్హులైన లబ్ధిదారులకు కాకుండా రాజకీయ లబ్ధి కోసం సంక్షమ పథకాలలో లబ్ధిదారులను ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్యాంపు కార్యాలయంలో యదేచ్ఛగా తనకు వివరిస్తున్నారని వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు అర్హులైన అందరూ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకొని సుపరిపాలనలో మరింత సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద కుటుంబాలలో వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదని ప్రభుత్వం జాప్యం లేకుండా దరఖాస్తు చేసిన వెంటనే విచారణ జరిపించి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపేలా ప్రభుత్వం ఇచ్చిన గారంటీలను అమలు చేస్తూ అనేక పథకాలను అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని వెంటనే అధికారులు అర్హులను గుర్తించి ఆదుకోవాలని అన్నారు. ఎవరు ఎలాంటి ఆపదలో ఉన్న నేరుగా తనని సంప్రదించవచ్చు అని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ తోపాటు ఆయా మండలాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే 1.708 మంది అనుమానితులు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**



**కొత్తగూడెం జనవరి 9( స్కై న్యూస్):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో 1,708 మంది కుష్టు అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి 1 వ తేది నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు కుష్టు అనుమానితులను పరీక్షంచి నిర్ధారణ చేయడం జరుగుతుంది , ఇందులో ఇప్పటివరకు 1,013 మందిని పరీక్షంచి 22 మందిని కుష్టు వ్యాది గ్రస్తులు గా నిర్ధారించి మందులు యివ్వడం జరిగింది. వచ్చినటువంటి అనుమానిత కేసులలో కొమరారం, గుండాల , రొంపేడు చంద్రుగొండ, ఏర్ర గుంట ఆరోగ్య కేంద్రాల పరిదిలో కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .తుకారాం రాథోడ్ తెలిపారు. గత నెల చివరి వరకు జిల్లాలో కుష్టు వ్యాధి మందులు వాడే వారి సంఖ్య 52 మంది , యిందులో 45 ఎంబీ కేసులు గా 7 పిబి వ్యాధిగ్రస్తులు గా మందులు వాడుతున్నారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలో 37 మంది , భద్రాచలం డివిజన్ పరిధిలో 15 మంది వ్యాధికి చికిత్స నిమిత్తం మందులు వాడుతున్నారు, మరియు డీఎం ఽ హెచ్ఓ మాట్లాడుతూ మిగిలిన అనుమానిత వ్యక్తులను త్వరలో నిర్ధారించి మందులు అందజేస్తామని తెలియచేసారు. సమసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వర్ణంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి, తిమ్మిరిగా, గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి, అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు.వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును. అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సమాజంలో ఇంకా కుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి ,వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

# రహదారులతోనే వార్డుల అభివృద్ధి




**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కైన్యూస్)** మునిసిపాలిటీలోని వార్డులను సుందరీకరించడంతోపాటు సమస్యలను పరిష్కరించేందుకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రహదారులను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం ఎండబెట్ల మునిసిపాలిటీ పరిధిలోని నాలుగు మరియు ఐదు వార్డులలో రెండు కోట్ల నిధులతో నిర్మించాను అన్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణంలోని అన్ని కాలనీలలో నూతనంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఆర్టిఏ సభ్యులు గోపాల్ రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి నరసింహారెడ్డి శాంతయ్య తో పాటు మాజీ కౌన్సిలర్లు సుల్తాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థుల సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీ



**హైదరాబాద్: (స్కై న్యూస్ )జనవరి 9** ఎల్బీనగర్ డివిజన్ హస్తినాపురం గౌతమ్ మోడల్ స్కూల్ హస్తీనాపురంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.చిన్నారులు సంప్రదాయ దుస్తులతో వచ్చి పలువురిని ఆకట్టుకున్నారు.చిన్నారులకు ఈ సందర్భంగా ముగ్గులపోటీ నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ దివ్యమౌనిక అభినందించారు. ఈ వేడుకలను డీన్ శ్రీనివాస్ ప్రారంభించి చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు

# సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి....

**శాంతినికేతన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ కుమార్**








**నాగర్ కర్నూల్ జనవరి 9 (స్కై న్యూస్)** చిన్ననాటి నుండి తల్లిదండ్రులు విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలని వాటి ద్వారానే విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉన్నత లక్ష్యలను ఏర్పాటు చేసుకోవడం సాధ్యమవుతుందని శాంతినికేతన్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ చిదిరే నరేష్ కుమార్ అన్నారు శుక్రవారం పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పండగ విశిష్టత ఉట్టిపడేలా విద్యార్థులు వేషధారణతో భోగిమంటలతో కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సిరులను కురిపిస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు భాను ప్రకాష్ ఉపేందర్ వీణ వినోద్ శ్వేత తంజిల్ నౌషద్ తోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షమ సంబురం

**రూ.22.20కోట్ల సంక్షమ పథకాల చెక్కులు అందించిన కూనంనేని**

**అభివృద్ధి, సంక్షమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం**

**పేదల ఆర్థికభారాన్ని మోయడం అభినందనీయం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**




**కొత్తగూడెం జనవరి 9( స్కై న్యూస్)::** పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్దమొత్తంలో సంక్షమ పథకా డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవరంలో సంక్షమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మ-షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్బులు జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షమ పథకాలకు సమప్రాధాన్యతనిస్తుంన్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షమపథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షమపథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మ పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామాలను పూర్తిస్థాయిలో అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పానెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 504ను

# హైడ్రా అధికారులు పరిశీలించారు

**వార్త తరంగాలు వార్త కథనానికి స్పందన**

**దమ్మైగూడ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 504ను పరిశీలించిన హైడ్రా అధికారులు**

**ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించిన ఊరుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పిన కీసర ఎమ్మార్వో యాదగిరి రెడ్డి**

**కీసర ఎమ్మార్వో ఆఫీస్ కు వచ్చిన ఫిర్యాదుకు చర్యలు తీసుకుంటామని కీసర ఎమ్మార్వో తెలిపారు**





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జనవరి 9 (స్కై న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దమ్మైగూడ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 504 ఆక్రమణకు గురి అయినప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులతో కలసి పరిశీలించామని కీసర ఎమ్మార్వో యాదగిరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా మాట్లాడుతూ హైడ్రా అధికారులతో కలసి కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలించామని యం ఆర్ వో యాదగిరి రెడ్డి తెలిపారు. సర్వే నెంబర్ 504 లోని 3 ఎకరాల భూమి 14 గుంటల ప్రభుత్వ భూమిలో మిగిలిన భూమిని కాపాడుతామణి ఆయన అన్నారు. ప్రభుత్వ భూమి ఎవరు ఆక్రమించిన ఊరుకునే ప్రసక్తి లేదని ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలిపారు. ప్రభుత్వ భూమి అని తెలువగానే సూచిక బోర్డు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ భూమి కాపాడడమే మా బాధ్యత అని, ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులు ఎంతటి వారైనా ఊరుకునేది లేదని ఆయన అన్నారు. ప్రజల అవసరాల నిమిత్తము అందరికీ అనువుగా ఉండే విధంగా రోడ్డును ఏర్పాటు చేస్తామని మిగిలిన భూమిని ఆధీనంలో తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. నెవర్ మైండ్ స్కూల్ యజమాన్యానికి హైడ్రా, ఎమ్మార్వో అధికారులు ఆదేశాలు జారీ చేశామని, మీ అంతకు మీరు స్థలం వదిలాలని, లేనట్లయితే ప్రభుత్వం చర్యలు తీసుకోక తప్పదని స్కూల్ యాజమాన్యంను హెచ్చరించారు.

# జి రాంజీ బిల్లు కూలీలకు వరం

**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ**



**జోగులాంబ గద్వాల, జనవరి 9 (స్కై న్యూస్):**వికసిత్ భారత్ లక్ష్యంతో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ.. మరింత మెరుగు పరుస్తూ.. జీ రామ్ జీ బిల్లును కేంద్రం తీసుకువచ్చింది.వీబీ=జి+రా కి బదులు జీ రామ్ జీ అని పేరు పెట్టడం జరిగింది.గతంలో మహాత్మాగాంధీ పేరు పథకానికి ఉన్నా.. ఎప్పుడైనా ఉపయోగించారా..?జీ రామ్ జీ అంటే.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవక మిషన్ గ్రామీణ.వ్యవసాయ పనులు ఉన్న సమయంలో కూలీల కొరత లేకుండా 60 రోజులు హాలీ డే వెసులుబాటు కల్పించింది.కూలీలకు వేతనం పెంచాలని.. పని పూర్తయిన 15 రోజుల వ్యవధిలో వేతనం చెల్లించాలని, పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు కేంద్రం తీసుకువచ్చింది.వికసిత్ గ్రామం కోసం గ్రామ సభ లో ప్రణాళిక తీర్మానం నిర్ణయించాలనే అవకాశం కల్పించడం జరిగింది.నిధుల దుర్వినియోగం జరగకుండా..అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకత తీసుకురావడమే కేంద్రం ఉద్దేశ్యం.రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం పై బురద జల్లే ప్రయత్నం చేస్తుంది.జీ రామ్ జీ బిల్లు పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.గతంతో పోల్చితే ప్రతి ఏటా ఎక్కువ నిధులు మోదీ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.ఉపాధి పనులను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఇప్పటికీ అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్స్ కి అదనపు గదులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు లేని గ్రామాలు ఉన్నాయి..మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపాధి కల్పన దిశగా కేంద్రం ముందుకు వెళ్తుంది.మహాత్మా గాంధీ చివరి పలుకులు ఈ పథకం పేరులో ఉన్నాయి.మహాత్మా గాంధీ కి.. కాంగ్రెస్ అగ్ర నాయకతంలో ఉన్న నేతలకు ఎటువంటి బంధం లేదు.. మహాత్మా గాంధీ కుటుంబ సభ్యులు కూడా వీళ్ళు కాదు.గాంధీ పేరు పెట్టుకొని రాజకీయ లబ్ధి.. ఇప్పటికి పొందుతున్నారు.వికసిత్ భారత్ కాపీ కొట్టి రైసింగ్ తెలంగాణ అని రేవంత్ రెడ్డి పెట్టారు.గ్రామాల అభివృద్ధి జరుగుతేనే.. రాష్ట్రా అభివృద్ధి.. దేశ అభివృద్ది సాధ్యం.వికసిత్ భారత్ లక్ష్యంతో నరేంద్రమోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.కాంగ్రెస్ దుష్ప్రచారం ఏమాత్రం వాస్తవం లేదు.స్వచ్ భారత్ లో గాంధీ జీ ఫోటో ఉంటుంది. మహాత్మా గాంధీ గారికి బీజేపీ ఇచ్చే గౌరవం అది.కాంగ్రెస్ ఈ పథకాన్ని రాజకీయం చేయాలనే దుర్బుద్ధితో ఉంది.జూరాల ప్రాజెక్ట్ పైన ఆధారపడిన జిల్లా పాలమూరు.జూరాల ప్రాజెక్ట్ నిర్వహణ సరిగా లేక.. జూరాల ఆయుష్షు తగ్గుతుంది.జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం బ్రిడ్జి నిర్మాణం చేయాలని, లేదంటే ప్రాజెక్ట్ కే ప్రమాదమని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.బ్రిడ్జి నిర్మాణం పైన ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఇరిగేషన్ బ్రిడ్జి కాకుండా.

## గోదావరి జలాలు- ఆధునిక సాగుతో
# భద్రాద్రి జిల్లా వ్యవసాయంలో అగ్రగామి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రాష్ట్ర ఇరిగేషన్ , సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**అశ్వరావుపేటలో రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం అభివృద్ధి కార్యక్రమాలకు ఘన శ్రీకారం**







**అశ్వరావుపేట జనవరి9 (స్కై న్యూస్):** రైతుసంక్షమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ ‌ఒ సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి లు స్పష్టం చేశారు.స్థానిక అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఫుడ్ స్టాల్ను మంత్రులు సందర్శించారు. అనంతరం నిర్వహించిన రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళన సభ (రైతు మేళ)లో పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షత వహించగా,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పూజ్యులు ఎన్టీఆర్ దీవెనలతో అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు కావడం చారిత్రాత్మకమని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సశ్యశ్యామలం చేయడం తన జీవిత కోరిక అని తెలిపారు.గత ప్రభుత్వంలో డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌కు డీపీఆర్‌లో చోటు లేకపోయిందని, ప్రస్తుత ప్రభుత్వంలో కెనాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు.నాల్గో పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట,అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు అందనున్నాయని వెల్లడించారు.ఆయిల్ పామ్ సాగులో కోకో, జాజి, వక్క, మిరియం వంటి అంతర పంటల సాగుతో రైతులకు అదనపు లాభాలు లభిస్తాయని చెప్పారు. తెలంగాణలో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని, దీని ద్వారా రైతులకు మహర్దశ రానుందని పేర్కొన్నారు.సన్నకారు రైతులకు మేలు చేసేలా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సంక్రాంతి నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు.2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 470 బిలియన్ డాలర్ల వాటా సాధించడమే తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యమని వివరించారు.సీతారామ ప్రాజెక్టును భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగం ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి నీరే ప్రాణమని,గోదావరి జలాలను చివరి ఎకరానికి చేరేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను నీటిపారుదల,వ్యవసాయం పరంగా దేశానికే ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు . సీతారామ ప్రాజెక్టుతో పాటు అనుబంధ కాలువల నిర్మాణం ద్వారా రైతులకు శాశ్వత నీటి భరోసా కల్పిస్తామని తెలిపారు.సాగునీటి వసతులు పెరిగితేనే రైతుల ఆదాయం పెరుగుతుందని,అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి,బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు, వ్యవసాయ యాంత్రీకరణ పథకం,జాతీయ సహజ వ్యవసాయ మిషన్‌ను అధికారికంగా ప్రారంభించారు.అలాగే భూసార పరీక్షలు, మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి, సహజ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, ఖర్చులు తగ్గించి ఉత్పాదకత పెంచుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.జారె ఆదినారాయణ వ్యాఖ్యలు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ "రైతుసంక్షమమే ప్రభుత్వ లక్ష్యం. రైతుల ఆదాయం పెరిగేలా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను రైతులకు ఉపయోగపడే కేంద్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రులు నేరుగా విని, వారి సూచనలపై స్పందిస్తూ ప్రభుత్వ పథకాలపై స్పష్టత కల్పించారు. ఈ రైతు మేళా రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.

## గురుకులాల్లో 5 నుంచి 9 తరగతి వరకు
# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జనవరి 21 వరకు దరఖాస్తుకు గడువు**

**ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష**

**మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి వెల్లడి**







**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 9:-** రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట, అదేవిధంగా ఇందిరా నగర్ గురుకులాల్లో అడ్మిషన్ పొందేందుకు అర్హత పరీక్ష నిర్వహించి ప్రవేశాలకు ఏర్పాట్లు చేస్తున్నారు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, కులం, ఆదాయం జిరాక్స్, పాస్పోటోతో సమీప మీసేవా కేంద్రంలో సంప్రదించాలి గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ.2 లక్షలలోపు ఉన్న వారు అర్హులు గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన ఉంటుంది గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్ని పత్రాలతో మీసేవ కేంద్రాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి ఈనెల 21వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుంది దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీసెట్. సీజీజీ. జీఓవీ. ఇన్ అనే వెబ్సైట్ లేదా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. కేశంపేట అదేవిధంగా ఇందిరానగర్ మహాత్మ జ్యోతిబాపూలే గ్రేడ్ 1 ప్రిన్సిపల్ ప్రీతి వెల్లడించారు.

## వెంచర్ లో...
# నక్ష్యబాట ఉంది

**నిర్మాణ పనులు ఆపాలని రెవెన్యూ అధికారులకు గ్రామస్తుల ఫిర్యాదు**





**జంగారెడ్డి జిల్లా స్కైన్ న్యూస్ జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల్ నర్వ గ్రామ శివారులో ఉన్న ఓ ప్రైవేట్ వెంచర్ లో నక్ష్యబాట ఉందని వెంచర్ నిర్మాణ సమీపంలో ప్రభుత్వ భూమి ఉందని దానిని గుర్తించి కాపాడాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు కేశంపేట మండల తాహసిల్దార్ రాజేందర్ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు (ఎఫ్ టిఎల్) నక్ష్యబాట ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని విన్నవించారు స్పందించిన తహసిల్దార్ అధికారులను పంపించి సర్వే చేసి హద్దులు చూపిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ నరసింహ వార్డు సభ్యులు మల్లేష్ మహేష్ శివకుమార్ శంకర్ మహేష్ శ్రీకాంత్ అశోక్ జగత్ రెడ్డి దాసు శ్రీకాంత్ చారి కార్తీక్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్లో
# విద్యార్థులు ముగ్గుల పోటీలు







**హైదరాబాద్( స్కై న్యూస్) జనవరి 9:**ఎల్బీనగర్ డివిజన్ లో హస్తినాపురంలోని నారాయణ హై స్కూల్‌లో భోగి మరియు మకర సంక్రాంతి పండుగలు పండుగ ఉత్సాహంతో జరుపుకుంన్నారు. హస్తినాపురం క్యాంపస్‌లోని నారాయణ హై స్కూల్, జనవరి 9, 2026న ఇ-చాంప్స్ మరియు ఇ-కిడ్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన పంట పండుగలైన భోగి మరియు మకర సంక్రాంతిని ఎంతో ఉత్సాహంగా మరియు సాంస్కృతిక ఉత్సాహంతో జరుపుకుంది. ఈ కార్యక్రమం భారతీయ సంస్కృతి యొక్క గొప్ప సంప్రదాయాలను మరియు వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రకృతి పట్ల కృతజ్ఞతను హైలైట్ చేసింది.శ్రేయస్సు, సమృద్ధి మరియు పంట ఆనందాన్ని సూచించే సాంప్రదాయ పాలు వేడి చేసే ఆచారంతో వేడుక ప్రారంభమైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రముఖులు చురుకుగా పాల్గొన్నారు, వాతావరణాన్ని ఉత్సాహంగా మరియు ఆనందంగా మార్చారు.విద్యార్థులలో సృజనాత్మకత మరియు చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, రంగోలి, గాలిపటం అలంకరణ మరియు నిమ్మకాయ మరియు చెంచా పందెం వంటి వివిధ పోటీలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు, వేడుకకు రంగు మరియు ఉత్సాహాన్ని జోడించారు.ఈ కార్యక్రమానికి గౌరవనీయమైన ఉనికి ఇచ్చారు. జి ఏం శ్రీ గోపాల్ రెడ్డి గారు మరియు ఏ జి ఏం శ్రీ హేమెంబర్ , ఆర్ ఐ రవి ప్రసాద్ హస్తినాపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ మేడమ్ శ్రీ జి వి ఎల్ శారద మరియు శ్రీ అనిల్ , వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ విజయ లక్ష్మ ఆఫ్ జు-చాంప్స్ మరియు శ్రీ శిల్పా ఆఫ్ ఈ -కిడ్స్, కోఆర్డినేటర్లు శ్రీ గాయత్రి మరియు శ్రీ శిరీష గారు, ఆర్ ఒ ఎండి అధిపతులు శ్రీ మహేశ్వరి మరియు శ్రీ మీన , ఏ ఓ లు శ్రీ రాజేష్ మరియు కరుణాకర్ . ప్రముఖులు ఉత్సవాల్లో చురుకుగా పాల్గొని, తమ స్ఫూర్తిదాయకమైన మాటలతో సమావేశాన్ని ప్రకాశవంతం చేశారు, పండుగల సాంస్కృతిక ప్రాముఖ్యతను మరియు యువ అభ్యాసకులలో సంప్రదాయాలను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఈ వేడుక ఆనందకరమైన గమనికతో ముగిసింది, విద్యార్థులకు చిరస్మరణీయ అనుభవాలను మరియు భారతీయ పండుగల గురించి లోతైన అవగాహనను మిగిల్చింది. ఈ కార్యక్రమం పాఠశాల సమాజంలో ఐక్యత, సాంస్కృతిక అవగాహన మరియు పండుగ స్ఫూర్తిని విజయవంతంగా పెంపొందించింది.హస్థినాపురంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో జరిగిన భోగి మరియు మకర సంక్రాంతి వేడుకలు సంప్రదాయాన్ని ఆనందకరమైన అభ్యాసంతో మిళితం చేయడం ద్వారా సమగ్ర విద్య పట్ల ఆ సంస్థ యొక్క నిబద్ధతను నిజంగా ప్రతిబింబించాయి.

## కారుకొండ రామవరం యు ఎఫ్ డబ్ల్యు సి ను సందర్శించిన డి ఎం హెచ్ ఓ



**కొత్తగూడెం జనవరి 9( స్కై న్యూస్):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా కేంద్రంలోని కారుకొండ రామవరం యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెంను సందర్శించడం జరిగినది. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది . ప్రజలతో ఆయా గ్రామాలలో వారి ఇంటి చుట్టూపరిసరాలను శుభ్రంగా ఉంచేటట్లు వారికి అవగాహన ఇవ్వాలని తెలియజేశారు. రికార్డులను పరిశీలించారు అదేవిధంగా యు ఎఫ్ డబ్ల్యు సి కొత్తగూడెం ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే గదిని పరిశీలించి, మందులను సరైన ఉష్ణోగ్రత ను మెయింటెన్ చేయాలని, ఒకసారి ఓపెన్ చేసిన వయల్ మీద తేదీ సమయం తప్పకుండా రాసి కంటైనర్లు నిల్వ చేయాలని సూచించారు. రికార్డులను సక్రమంగా రాసి భద్రంగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు


## ఐకేపీ విఓఏ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ జనవరి 9 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఐకేపీ విఓఏ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది శు క్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట్ రామ్ రెడ్డి, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, మూబారక్ అలీ ఖాన్, ఇబ్రహీం, ఐకేపీ వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మొయినుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, సుధాకర్, మంజుల, మరియు షాద్ నగర్ డివిజన్ నాయకులు నస్రీన్, స్వప్న, సతీష్, శోభ, రేణుకా, లక్ష్మ, సుజాత, షాహిన్, చిత్కల, అమరావతి, సుజాత, లావణ్య, విజయ, జ్యోతి, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయాన్నే తిన్నారనుకోండి!



శీతాకాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఫైబర్, ఐరన్ లాంటి ముఖ్య పోషకాలతో నిండి ఉంటుంది. కీళ్ల నొప్పులు, అలసట, జలుబు లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.శీతాకాలంలో ఎండు ఖర్జూరం తినొచ్చా.? లేదా.? ఇది అందరిలోనూ ఉండే ప్రశ్న. ఈ వింటర్ సీజన్‌లో ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ఖర్జూరం ఎముకలను బలంగా మార్చడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరిచడంలో సహాయపడుతుంది. డ్రై ఫ్రూట్స్‌లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా చలికాలంలో కొన్ని ప్రత్యేకమైన డ్రై ఫ్రూట్స్ తీసుకుంటే శరీరానికి మరింత శక్తి, రోగనిరోధక శక్తి లభిస్తాయి. అలాంటి వాటిలో ఎండు ఖర్జూరం ఒకటి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, పొటాషియం, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి లాంటి కీలక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక రకాల వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా చలికాలంలో వచ్చే ఎముకల నొప్పులు, జీర్ణ సమస్యలు, అలసట లాంటి సమస్యలకు ఎండు ఖర్జూరం మంచి ఔషధంలా పనిచేస్తుంది. చలికాలంలో చాలామందికి నడుము నొప్పి, కీళ్ల నొప్పులు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు ఎండు ఖర్జూరం చాలా ఉపయోగపడుతుంది. రాత్రి ఒక గ్లాసు నీటిలో రెండు ఎండు ఖర్జూరాలు, ఒక చెంచా మెంతులు నానబెట్టి ఉంచి.. ఉదయం లేచిన వెంటనే ఖర్జూరాలను నమిలి తిని, ఆ నీటిని వడగట్టి తాగాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే శరీరంలోని నొప్పులన్నీ క్రమంగా తగ్గుతాయి. ఎప్పుడూ అలసటగా ఉండటం, శరీరంలో శక్తి లేకపోవడం లాంటి సమస్యలు ఉంటే ఎండు ఖర్జూరం మంచి పరిష్కారం. రాత్రి పూట లేదా ఉదయం ఎండు ఖర్జూరం తినడం వల్ల శరీరానికి ఎనర్జీ వస్తుంది. అలాగే ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనత సమస్య ఉన్నవారికి ఇది ఎంతగానో ఉపయోగకరం. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి సహాయపడి, రక్తహీనత లక్షణాలైన అలసటను తగ్గిస్తుంది. చలికాలంలో ఛాతిలో కఫం చేరడం, దగ్గు, జలుబు లాంటి శ్వాస సంబంధిత సమస్యలు సర్వసాధారణం. రెండు ఎండు ఖర్జూరాలను బాగా నమిలి తిని, తర్వాత కొద్దిగా గోరువెచ్చని నీరు తాగితే కఫం కరిగి బయటకు రావడంలో సహాయపడుతుంది. తద్వారా శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఎండు ఖర్జూరంలో ఫైబర్, మెగ్నీషియం అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ బలపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ లాంటి సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది. క్రమం తప్పకుండా ఎండు ఖర్జూరం తీసుకోవడం వల్ల పేగులు ఆరోగ్యంగా పనిచేస్తాయి. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ఎండు ఖర్జూరం కీలకపాత్ర పోషిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి గుండె పనితీరును బలోపేతం చేస్తుంది. అలాగే, రోగనిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నుంచి శరీరం రక్షణ పొందుతుంది. చలికాలంలో ఎండు ఖర్జూరం తీసుకోవడం శరీరానికి చాలా మంచిది. రోజు పరిమిత మోతాదులో తీసుకుంటే శక్తి, ఆరోగ్యం రెండు మెరుగవుతాయి. అయితే, మధుమేహం ఉన్నవారు మాత్రం వైద్యుల సలహాతో మాత్రమే తీసుకోవడం మంచిది.

## ఆయిల్ పుల్లింగ్ చేస్తే ఇన్ని లాభాలా..?




ఆయిల్ పుల్లింగ్ అనేది పురాతన ఆయుర్వేద పద్ధతి. నోటి ఆరోగ్యం, తెల్లటి దంతాలు, మంచి శ్వాస కోసం ఇది ప్రాచుర్యం పొందుతోంది. సెలబ్రిటీలు కూడా దీనిని అనుసరిస్తున్నారు. నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను తొలగించి, చిగుళ్ల సమస్యలు, దుర్వాసన తగ్గిస్తుంది. కొబ్బరి లేదా నువ్వుల నూనెతో 15 నిమిషాలు పుక్కిలించడం సరైన మార్గం. ఇది మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. చాలా మంది దంతాలు, చిగుళ్ళకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటారు. ఇది క్రమంగా వారి మొత్తం ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం అనేది శరీరంలోని మిగిలిన భాగాలను జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, మంచి ఆరోగ్యానికి కూడా అంతే ముఖ్యం. అందువల్ల, ఈ రోజు మనం ఆయిల్ పుల్లింగ్ లేదా నూనెతో పుక్కిలించడం గురించి మీకు చెప్పబోతున్నాం. మీ సమాచారం కోసం, ఇది దంతాలు మరియు చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే పురాతన ఆయుర్వేద పద్ధతి అని మీకు తెలియజేద్దాం. ఇది నోటి బ్యాక్టీరియాను తగ్గిస్తుంది మరియు నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంలో, ఈ రోజు మనం ప్రతి ఉదయం ఆయిల్ పుల్లింగ్ యొక్క ప్రయోజనాలు మరియు సరైన పద్ధతి గురించి మీకు చెప్పబోతున్నాం. ప్రఖ్యాత యోగా గురువు మరియు రచయిత్రి డాక్టర్ హంసా యోగేంద్ర తన యూట్యూబ్ ఛానెల్‌లోని వీడియోలో ఈ సమాచారాన్ని పంచుకున్నారు. ఆయిల్ పుల్లింగ్ గుర్తుందా..? దాదాపుగా అందరికీ గుర్తుండే ఉంటుంది.. ఈ పురాతన ఆయుర్వేద పద్ధతి ఇప్పుడు బాగా ప్రాచుర్యం పొందుతోంది. చాలా మంది సెలబ్రిటీలు ప్రస్తుతం దీని గురించి ప్రస్తావించారు. బాలీవుడ్ గ్లామరస్ హీరోయిన్ శిల్పా శెట్టితో సహా చాలా మంది తారలు ఈ పద్ధతిని పాటిస్తారు. ఈ ఆయుర్వేద పద్ధతిలో నోటిలో నూనె పోసుకుని, కొన్ని నిమిషాలపాటు పుక్కిలిస్తారు. ఆపై దానిని ఉమ్మివేయాలి. ఇది మీ దంతాలు, చిగుళ్ళను శుభ్రపరచడమే కాకుండా నోటి దుర్వాసనను తొలగిస్తుంది. అంతేకాదు..ఆయిల్ పుల్లింగ్ మానసిక ఆరోగ్యానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఆయిల్ పుల్లింగ్ గురించి చాలా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంచుతుందని, మీ ముఖానికి మెరుపును తెస్తుందని అంటున్నారు. ప్రతి రోజు ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయటం వల్ల నోటిలోని హానికరమైన బ్యాక్టీరియాను క్రమంగా తగ్గిస్తుంది. తత్ఫలితంగా ఇది నోటి దుర్వాసన, పంటి, చిగుళ్ల నొప్పి, వాపు, ఇన్ఫెక్షన్ల వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. మీకు నోటి దుర్వాసన సమస్య ఉంటే మీరు ప్రతిరోజూ ఆయిల్ పుల్లింగ్ ప్రయత్నించవచ్చు. ఇది దుర్వాసన కలిగించే బ్యాక్టీరియా, టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మీ శ్వాసను తాజాగా మారుస్తుంది. పసుపు దంతాలను వదిలించుకోవడానికి క్రమం తప్పకుండా ఆయిల్ పుల్లింగ్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది క్రమంగా దంతాలను తెల్లగా, ప్రకాశవంతంగా చేస్తుంది.

## ఏ టిఫిన్ బాక్స్ ఆరోగ్యానికి మంచిది?




మీ ఆరోగ్యాన్ని కాపాడటానికి సరైన టిఫిన్ బాక్స్‌ను ఎంచుకోవడం ముఖ్యం. ప్లాస్టిక్ బాక్స్‌లు హానికరమైన రసాయనాలను విడుదల చేసి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయి. కాబట్టి మంచి టిఫిన్ బాక్సులు ఎంచుకోవడం బెటర్. సాధారణంగా మనం ఆరోగ్యంగా ఉండాలని పోషకాలున్న ఆహారాన్ని వండుకుంటాం. కానీ ఆ ఆహారాన్ని దేనిలో తీసుకెళు _న్నాం అనే విషయాన్ని మాత్రం పట్టించుకోం. మార్కెట్‌లో దొరికే రంగురంగుల డిజైన్లు, తక్కువ ధర చూసి మనం ఎంచుకునే టిఫిన్ బాక్స్‌లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా భారతీయ ఇళ్లలో ఎక్కువగా కనిపించే స్టీల్ టిఫిన్లే అత్యంత సురక్షితమైనవి. ఇవి రసాయన రహితం, మన్నికైనవి, తేలికగా ఉంటాయి. ఆహారం రుచిని, పోషకాలను ఇవి మార్చవు. వీటిని మైక్రోవేవ్‌లో పెట్టలేము. ద్రవ పదార్థాల కోసం లీక్-ప్రూఫ్ మూతలు ఉన్న వాటినే ఎంచుకోవాలి. స్కూలుకు వెళ్లే పిల్లలకు, ఆఫీసులకు వెళ్లే వారికి ఇది అత్యంత ఉత్తమమైన ఎంపిక. ఆధునిక జీవనశైలిలో గాజు టిఫిన్ల వినియోగం పెరుగుతోంది. గాజు రసాయన రహితమైనది. ఆహారం వాసన రాకుండా ఉంటుంది. ఆఫీసుల్లో నేరుగా మైక్రోవేవ్‌లో వేడి చేసుకోవడానికి ఇది వీలుగా ఉంటుంది. ఇవి బరువుగా ఉంటాయి. కింద పడితే విరిగిపోయే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా వాడగలిగే పెద్దలకు, ఆఫీసు ఉద్యోగులకు ఇది మంచిది. పాత కాలంలో ఇత్తడి పాత్రలనే వాడేవారు. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. ఇత్తడిలో ఆహారం ఉంచడం వల్ల శరీరానికి అవసరమైన ఖనిజాలు అందుతాయి. ఇది బాక్టీరియా పెరగకుండా చూస్తుంది. నిమ్మకాయ, టమోటా వంటి ఆమ్ల ఆహారాలతో ఇత్తడి ప్రతిచర్య జరుపుతుంది. అలాగే వీటిని శుభ్రం చేయడం, మెరిసేలా చూసుకోవడం కాస్త కష్టమైన పని. ఇంట్లో ఉండేవారికి, చిన్న ప్రయాణాలు చేసే వారికి ఇది అనుకూలం. చౌకగా దొరుకుతాయని ప్లాస్టిక్ బాక్సుల వైపు వెళ్లడం ఆరోగ్యానికి చేటు. బరువు తక్కువ, రంగురంగుల డిజైన్లలో లభిస్తాయి. వేడి ఆహారాన్ని ప్లాస్టిక్‌లో ఉంచినప్పుడు అది హానికరమైన రసాయనాలను విడుదల చేస్తుంది. ఇది దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉంది. అత్యవసరమైతే తప్ప ప్లాస్టిక్ వాడకపోవడమే మంచిది.



## ప్రతి రోజూ టమోటా తింటే ఏమవుతుంది?

టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? అన్ని కూరగాయల్లో కెల్లా టమాటాది ప్రత్యేక స్థానం. ఎందుకంటే.. వంట ఏదైనా సరే.. టమాటా లేనిదే అసంపూర్ణం అని చెప్పాలి. వివిధ రకాల కూరగాయలు, సలాడ్‌లతో సహా అనేక వంటలలో ఉపయోగిస్తారు. టమోటాలతో ప్రత్యేక సూప్‌లు, సాస్‌లు, చట్నీలను కూడా తయారు చేస్తారు. వంటల రుచిని పెంచే ఈ జ్యుసి టమాటాలు పోషకమైన ఆహారంగా పనిచేస్తాయి. మీ ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. కానీ, ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల మీ శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, చర్మం, జీర్ణవ్యవస్థకు ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో పేరుకుపోయిన మలినాలు బయటకు పోతాయి. రోజూ పచ్చి టమాటా తింటే బీపీ తగ్గడంతో పాటు కొలెస్ట్రాల్ లెవెల్స్ కంట్రోల్ లో ఉంటాయి. ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. టమాటాలో విటిన్ సి ఉంటుంది. రోగనిరోధక శక్తి పెరగడానికి ఇది చాలా కీలకం. టమాటా యాంటీ ఆక్సిడెంట్ లా కూడా పని చేస్తుంది. బాడీ సెల్స్ డ్యామేజ్ కాకుండా అడ్డుకుంటుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. స్కిన్ ఎప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా రక్షిస్తుంది. టమాటాతో జీర్ణ శక్తి పెరుగుతుంది. అందుకు కారణం ఏంటంటే..టమాటాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. టమాటాలో విటమిన్ కె సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా ఉంచుతుంది. బ్లడ్ క్లాటింగ్ లేకుండా చూస్తుంది.




## సంతోష్ శోభన్, మానస వారణాసి 'కపుల్ ఫ్రెండ్లీ' థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో–ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తర్వాత ఎలా ప్రేమలో పడతారు..? ఆ తర్వాత ఏం జరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది.
ల

## సమంత 'మా ఇంటి బంగారం' నుంచి సాలిడ్ అప్డేట్.. జనవరి 9న టీజర్ రిలీజ్‌కు రంగం సిద్ధం!

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా వెబ్ సిరీస్‌లపై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఆమె, 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్ట్‌లతో తన పరిధిని బాలీవుడ్, ఓటిటి వరకూ విస్తరించింది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కొత్త చాప్టర్ ప్రారంభించి, ప్రొడ్యూసర్‌గా కూడా అడుగులు వేసింది. తెలుగులో ఇటీవల 'శుభం' సినిమాలో చిన్న క్యామియోతో ప్రేక్షకులను పలకరించిన సమంత నుంచి, పూర్తి స్థాయి సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెర దించుతూ, సమంత నటిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'మా ఇంటి బంగారం' ఇప్పుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను చాలా కాలం క్రితమే ప్రారంభించారు. కానీ కొన్ని కారణాల వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం అవుతూ వచ్చింది. ఇటీవల దర్శకురాలు నందిని రెడ్డితో కలిసి ఈ సినిమాను మళ్లీ పట్టాలెక్కించగా, ఇప్పుడు సమంత నుంచి అధికారికంగా సాలిడ్ అప్డేట్ వచ్చింది. తాజాగా విడుదలైన మాస్ పోస్టర్‌తో పాటు, ఈ సినిమా టీజర్ ను జనవరి 9న విడుదల చేయనున్నట్లు సమంత స్వయంగా ప్రకటించింది. ఈ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలకు భిన్నంగా, ఈ చిత్రంలో పూర్తిగా క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఈ సినిమాకు కథను సమంత మాజీ భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరు అందించడం విశేషం. అలాగే ఈ ప్రాజెక్ట్‌ను సమంత స్వయంగా తన బ్యానర్‌లో నిర్మించడంతో, 'మా ఇంటి బంగారం' ఆమెకు ఎంతో ప్రత్యేకమైన చిత్రంగా మారింది. సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు కంటెంట్ పరంగా కూడా బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. సమంత కెరీర్‌లో ఇది మరో కీలకమైన మలుపుగా మారే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.మొత్తానికి, వెబ్ సిరీస్‌లతో గ్లోబల్ రీచ్ సాధించిన సమంత, ఇప్పుడు మళ్లీ తెలుగులో ఒక పవర్‌ఫుల్ థియేట్రికల్ ప్రాజెక్ట్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. జనవరి 9న విడుదలయ్యే టీజర్‌తో ఈ సినిమా పై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశముంది.






## పొంగల్ పోటీ.. పరాశక్తి కొత్త రిలీజ్ డేట్

సంక్రాంతి సినిమాల పోటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏడాది ముందుగానే కర్చీఫ్ వేయాల్సిందే. పొంగల్ బాక్సాఫీస్‌కు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. అందుకే స్టార్స్ అంతా సంక్రాంతి రిలీజ్‌కు సిద్ధంగా ఉంటారు. ఇప్పటికే టాలీవుడ్ నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాల డేట్స్ ఖరారయ్యాయి. వీటిలో ది రాజాసాబ్ జనవరి 9న, మనశంకరవరప్రసాద్ గారు జనవరి 12న, భర్త మహాశయులకు విజ్ఞప్తి జనవరి 13న, నారీ నారీ నడుమ మురారి, అనగనగా ఒక రాజు జనవరి 14న థియేటర్లలో సందడి చేయనున్నాయి. వీటికి తోడు కోలీవుడ్ సినిమాలు సైతం సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచాయి. అయితే కోలీవుడ్ స్టార్ శివ కార్తికేయన్, శ్రీలీల నటించిన పరాశక్తి కూడా పొంగల్‌కే రానుంది. ఇప్పటికే ఈ మూవీ రిలీజ్ తేదీని కూడా ప్రకటించారు. జనవరి 14న విడుదల చేస్తామని ఫిక్సయ్యారు. అయితే తాజాగా రిలీజ్ తేదీ విషయంలో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు మేకర్స్. జనవరి 10న టాలీవుడ్ సినిమాలేవీ రిలీజ్ లేకపోవడంతో ఆ రోజే పరాశక్తి విడుదల కానుందని ప్రకటించారు. దీంతో ది రాజాసాబ్ రిలీజైన మరుసటి రోజే పరాశక్తి థియేటర్లకు రానుంది. విపరీతమైన పోటీ ఉన్న పొంగల్ బాక్సాఫీస్ వద్ద పరాశక్తికి థియేటర్లు ఎంతవరకు దొరుకుతాయో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో విజయ్ నటిస్తున్న దళపతి విజయ్ జన నాయగన్ జనవరి 9న విడుదల కానుంది. కాగా.. ఈ సినిమాకు సుధా కొంగర దర్శకత్వం వహించారు

## బాలకృష్ణ-బోయపాటి కాంబోలో తొలి ఫ్లాప్ ఎన్బీకే 111 ప్రాజెక్ట్‌పై ప్రభావం

టాలీవుడ్ స్టార్ హీరో బాలకృష్ణ చివరగా 'అఖండ 2' చిత్రంతో ప్రేక్షకులని పలకరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కగా, డిసెంబర్ 12న విడుదలైంది. బాలయ్య–బోయపాటి కాంబోతో గతంలో వచ్చిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు వరుస హిట్లు కొట్టగా, ఈసారి హ్యాట్రిక్ విఫలమైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదలైన తొలి రోజు నుంచి మూవీ నెగటివ్ టాక్ ఎదుర్కొంది. భారీ బడ్జెట్‌తో నిర్మితమైనప్పటికీ, ఫలితంగా రెండు కోట్లకుపైగా నష్టాలు రికార్డ్ అయ్యాయని సమాచారం. మొత్తం వ్యాపారం రూ.103 కోట్లు ఊహించినప్పటికీ, గ్రాస్ కలెక్షన్స్ సుమారు రూ.120 కోట్లు, షేర్ వసూలు రూ.70 కోట్లు మాత్రమే. దీని ప్రభావంతో బయ్యర్లు ఇప్పుడు దర్శకుడు బోయపాటిపై కాస్త ఆగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. 'అఖండ 2' ఫలితం బాలయ్య తదుపరి సినిమాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఎన్బీకే 111 ప్రాజెక్ట్ హోల్డ్‌లో ఉంది. ఈ సినిమా పీరియాడికల్, హిస్టారికల్ యాక్షన్ కాన్సెప్ట్‌తో, బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తారని ప్రచారం. ఒక పాత్రలో రాజుగా, మరొక పాత్రలో యోధుడిగా కనిపించనున్నారు. అయితే 'అఖండ 2' పరాజయం కారణంగా సినిమా బడ్జెట్ తగ్గింపు, స్క్రిప్ట్ మార్పులు చేయడం ప్రారంభమైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నారు. పీరియడ్, హిస్టరీ ఎపిసోడ్స్‌ని తగ్గించి, రెగ్యులర్ కమర్షియల్ మూవీలా మార్చే దిశలో పని జరుగుతోందని తెలుస్తోంది. కథ ఫైనల్‌గా పూర్తైతే సినిమా షూటింగ్ కొనసాగుతుందని, లేదంటే ప్రాజెక్ట్ రద్దు అయ్యే అవకాశం కూడా ఉందని సమాచారం. బాలయ్య, గోపీచంద్ మలినేని కాంబోలో చివరగా వచ్చిన 'వీర సింహారెడ్డి' సక్సెస్ తర్వాత, 'ఎన్బీకే 111' కోసం భారీ ప్రణాళికలు రూపొందించినట్లు తెలుస్తోంది.



## ఇద్దరు పిల్లల తల్లిని.. ఈ జనరేషన్‌కు నచ్చకపోవచ్చు!

తక్కువకాలంలో స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. క్యూట్ ఫేస్‌తో, అమాయకపు చిరునవ్వుతో అందరినీ బుట్టలో వేసుకున్న ఈ బ్యూటీ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా అంతటా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె హీరోయిన్‌గా నటించిన 'పరాశక్తి' మూవీ సంక్రాంతి పండక్కి (జనవరి 10న) విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓ ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది. తను ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్న విషయం గురించి తొలిసారి స్పందించింది. శ్రీలీల మాట్లాడుతూ.. పిల్లల ప్రస్తావన వస్తే నాకు మాటలు రావు. వాళ్లు నాతో ఉంటే బాగుండేదనిపిస్తుంది. నాతో కలిసుండకపోయినా నేను వారిని బాగా చూసుకుంటున్నాను. కిస్ (2019) అనే కన్నడ మూవీ సమయంలో దర్శకుడు నన్ను ఓ ఆశ్రమానికి తీసుకెళ్లాడు. అక్కడే ఈ పిల్లలు ఉండేవారు. మేము ఫోన్‌లో మాట్లాడేవాళ్లం. వీలు దొరికినప్పుడల్లా అక్కడికి వెళ్లేదాన్ని. కానీ, ఈ విషయాన్ని నేను చాలాకాలం రహస్యంగా ఉంచాను. అయితే ఆ ఆశ్రమం వాళ్లు దీన్ని గోప్యంగా ఉంచడం దేనికి? మీరు బయటకు చెప్తేనే మిమ్మల్ని చూసి ఇంకో నలుగురైనా ముందుకొస్తారు అన్నారు. నిజమే కదా అనిపించింది. నేనేదో గొప్ప చేశానని చెప్పడం లేదు కానీ జనాలు కూడా ఆ దిశగా ఆలోచిస్తే బాగుంటుంది. అయితే ఈ జనరేషన్‌కు నాలాంటివాళ్లు నచ్చకపోవచ్చు. నేను మంచి గర్ల్‌ఫ్రెండ్ కాకపోవచ్చేమో! అయినా సరే.. నా తల్లి నన్నెంతగా ప్రేమిస్తుందో.. అదే ప్రేమను ఆ పిల్లలకు పంచుతున్నాను అని చెప్పుకొచ్చింది. కాగా శ్రీలీల 2022లో గురు, శోభిత అని ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుంది. 2025లో తన బర్త్‌డేకు ముందు ఓ పసిపాపను దత్తత తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఆ చిన్నారి తన మేనకోడలు అని శ్రీలీల క్లారిటీ ఇచ్చింది.



## బిజినెస్

## రిలయన్స్ షేరుకు రష్యా చమురు సెగ

### తగ్గనున్న రష్యా చమురు దిగుమతులు



ఈ ఏడాది జనవరిలో రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు క్షీణించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ దిగ్గజ రిలయన్స్ ఇండస్ట్రీస్ రష్యా చమురు డెలివరీలు ఉంటాయని అనుకోవట్లేదని ప్రకటన విడుదల చేయడమే ఇందుకు నేపథ్యం. దీంతో ఈ నెలలో చమురు దిగుమతులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇటీవల రిలయన్స్ సంస్థ రష్యా చమురును దిగుమతి చేసుకుంటోందని గ్లోబల్ మీడియా సంస్థ బ్లూమ్‌బర్గ్ కథనం తెలిపింది. సుమారు 22 లక్షల బ్యారెల్ల రష్యా చమురు ఉన్న మూడు నౌకలు రిలయన్స్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీ వైపు వెళ్లాయని, జనవరిలో డెలివరీ అవుతాయని పేర్కొంది. దీనిపై స్పందించిన సంస్థ, అటువంటిదేమీ లేదని, తమపై తప్పుడు కథనాలు వెలువడుతున్నాయని, అసత్యాలతో సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంగళవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. గడిచిన మూడు వారాల్లో జామ్‌నగర్ రిఫైనరీకి ఎలాంటి రష్యా నౌకలు రాలేదని, జనవరి నెలకు సంబంధించిన డెలివరీలను కూడా తిరస్కరించామని స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు వ్యవహారంలో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. సుంకాలను మరింత పెంచవచ్చని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో బ్లూమ్‌బర్గ్ కథనం వెలువడం రిలయన్స్ సంస్థ అధికారిక ప్రకటన ద్వారా స్పష్టత ఇచ్చింది.

### 2025లో 8 శాతం పెరిగిన వాహన రిటైల్ అమ్మకాలు



దేశీయ వాహన పరిశ్రమలో రిటైల్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘం ఫాడా ప్రకటనలో వెల్లడించింది. 2025లో దేశవ్యాప్తంగా మొత్తం 2,81,61,228 యూనిట్ల వాహనాలు అమ్ముడయ్యాయి. ఇది 2024లో అమ్ముడైన 2,61,45,445 యూనిట్లతో పోలిస్తే 7.71 శాతం అధికం. దీనికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 సంస్కరణలు భారీ అమ్మకాలకు దోహదపడ్డాయని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) అభిప్రాయపడింది. మొత్తం అమ్మకాల్లో ప్యాసింజర్ కార్ల అమ్మకాలు 40,79,532 యూనిట్లతో 9.7 శాతం వృద్ధి చెందాయి. ఆ తర్వాత టూవీలర్ విభాగంలో 2,02,95,650 యూనిట్లు(7.24 శాతం వృద్ధి), త్రీ-వీలర్ రిటైల్ అమ్మకాలు 13,09,953 యూనిట్లు(7.21 శాతం వృద్ధి), కమర్షియల్ వాహనాల విభాగం 10,09,654 యూనిట్ల(6.71 శాతం వృద్ధి) విక్రయాలు నమోదయ్యాయి. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యక్ష పన్నుల ఉపశమనం, 2025 ఏడాది పొడవునా ఆర్‌బీఐ కీలక వడ్డీ రేట్ల కోత వంటి కీలక చర్యలు అమ్మకాలకు మద్దతిచ్చాయని ఫాడా అధ్యక్షుడు సీఎస్ విఘ్నేశ్వర్ అన్నారు. గతేడాది ప్యాసింజర్ వాహనాల విక్రయాలకు గ్రామీణ మార్కెట్ ఎక్కువ సహకారం అందించింది. ఈ విభాగంలో పట్టణ ప్రాంత అమ్మకాలు 8 శాతం పెరగ్గా, గ్రామీణ ప్రాంతాల్లో 12 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాలలో దాదాపు 33 శాతం సీఎన్‌జీ, హైబ్రిడ్లు, ఈవీ వంటి ప్రత్యామ్నాయ ఇంధన వాహనాలు ఉన్నాయి. సీఎన్‌జీ అమ్మకాలు 18 శాతం నుంచి 21 శాతానికి పెరగ్గా, ఈవీలు 2.4 శాతం నుంచి 4 శాతానికి పెరిగాయి. అయితే హైబ్రిడ్లు 8.7 శాతం నుంచి 8.2 శాతానికి తగ్గాయని ఫాడా పేర్కొంది.

అమెరికా, ఐరోపా దేశాల ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా నుంచి రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) ముడి చమురు దిగుమతి చేసుకుంటోందంటూ వచ్చిన వార్తల సెగ మంగళవారం రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరుకు తగిలింది. ముడిచమురు నుంచి ఉత్పత్తి చేసే పెట్రోల్, డీజిల్ వంటి వాటిని ఐరోపా దేశాలకు ఆర్ఐఎల్ ఎగుమతి చేస్తుంటుంది. ఆయా దేశాల ఆంక్షలను ఆర్ఐఎల్ ఉల్లంఘించినట్లుగా వచ్చిన వార్తలను సంస్థ ఖండించినా, స్టాక్‌మార్కెట్లో షేరు 4 శాతానికి పైగా నష్టపోయి, సంస్థ మార్కెట్ విలువ ఒకేరోజు రూ.94,000 కోట్లకు పైగా క్షీణించింది. ఐరోపా దేశాల ఆంక్షల అనంతరమూ రష్యా నుంచి తాము ముడిచమురును దిగుమతి చేసుకున్నట్లు వచ్చిన వార్తల్లో నిజం లేదని ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పష్టం చేసింది. ఐరోపా కూటమి విధించిన ఆంక్షలకు అనుగుణంగా, గుజరాత్‌లోని జామ్‌నగర్ వద్ద ఉన్న తమ రిఫైనరీలో రష్యా ముడిచమురు వాడటాన్ని 2025 నవంబరు 20న ఆపేశామని రిలయన్స్ తెలిపింది. ఇంతకుముందు రష్యా చమురును అత్యధికంగా కొనుగోలు చేసే భారతీయ సంస్థగా ఆర్ఐఎల్ ఉంది. జామ్‌నగర్ కాంప్లెక్స్‌లో రెండు రిఫైనరీలున్నాయి. సెజ్ యూనిట్లో ఉత్పత్తి చేసిన ఇంధనాలను ఐరోపా కూటమి, అమెరికా, ఇతర విపణులకు సంస్థ ఎగుమతి చేస్తోంది. రెండోదైన పాత యూనిట్‌లో ఉత్పత్తి చేసిన ఇంధనాలను భారతీయ విపణికి ఆర్ఐఎల్ సరఫరా చేస్తోంది. 2025 డిసెంబరు 1 నుంచి రష్యాయేతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న ముడి చమురునే వాడుతున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ తెలిపింది. డేటా అనలటిక్స్ సంస్థ కెప్లెర్ నివేదికను ఉటంకిస్తూ.. 2.2 మిలియన్ బ్యారెళ్ల ఉరాల్స్‌తో (రష్యా ముడి చమురులో ఓ రకం) కూడిన మూడు ట్యాంకర్లు సిక్కా ఓడరేవు దిశగా వెళ్లాయని బ్లూమ్‌బర్గ్ వార్తా కథనం తెలిపింది. జామ్‌నగర్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌కు సరఫరా అయ్యే ముడి చమురులో అత్యధికం ఈ ఓడరేవు ద్వారానే వస్తుందని పేర్కొంది. అయితే సిక్కా ఓడరేవును రిలయన్స్‌తో పాటు మిగతా సంస్థలూ వాడుతుంటాయి. ఈ వార్తా కథనంలో చెబుతున్న మూడు ఓడల ద్వారా వచ్చిన ముడి చమురు, భారత్ పెట్రోలియమ్ కార్పొరేషన్ (బీపీసీఎల్)కు చెందిన బినా రిఫైనరీ కోసమై ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## ఎగుమతిదారుల్లో పెరిగిన ఆందోళన



భారత్‌పై ట్రంప్ అధిక టారిఫ్‌ల భయాలు మరింత పెరిగాయి. ఈ ఏడాది వేసవి కాలానికి గాను అమెరికాకు సరుకులను పంపించే ఎగుమతిదారుల్లో ఆందోళన నెలకొంది. భారత ఉత్పత్తులపై 50 శాతం అధిక టారిఫ్‌లతో అటు ఫ్యాక్టరీల్లోనూ, ఇటు కంపెనీ బోర్డు రూముల్లోనూ తీవ్ర ఒత్తిడి నెలకొందని రిపోర్టులు వస్తోన్నాయి.. భారతీయ వస్తువులపై అమెరికా విధించిన భారీ సుంకాలు, పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడంతో రాబోయే సీజన్ ఆర్డర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు.అమెరికా మార్కెట్‌ను వదులుకోలేక, భారతీయ సరఫరాదారులు తమ లాభాలను పణంగా పెడుతున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తోన్నాయి. చాలా మంది ఎగుమతిదారులు సుమారు 20 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తుండగా, అమెరికా కొనుగోలుదారులు తమ మార్జిన్‌లను 7-8 శాతం తగ్గించుకున్నారని అంచనా. ఇతర దేశాల నుండి వచ్చే వస్తువులపై అమెరికా 15-20 శాతం సుంకాలు విధిస్తుంటే, భారతీయ ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం వరకు టారిఫ్‌లను వేస్తోన్న విషయం తెలిసిందే. ఇంతటి భారీ భారాన్ని ఎక్కువ కాలం భరించడం అసాధ్యమని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోలు, దుస్తులు, పాదరక్షల రంగాలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. ఒకవేళ వాణిజ్య ఒప్పందం కుదరకపోతే అమెరికా కొనుగోలుదారులు వియత్నాం లేదా బంగ్లాదేశ్ వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇది లక్షలాది మంది ఉపాధిపై ప్రభావం చూపనుందని వాణిజ్యవేత్తలు, ఎగుమతిదారులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. అమెరికాతో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో ఎగుమతిదారులు ఇప్పుడు ఐరోపా వైపు చూస్తున్నారు. యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు జరుగుతున్నప్పటికీ, అది కార్యరూపం దాల్చడానికి, ప్రయోజనాలు అందడానికి మరికొన్ని నెలల సమయం పట్టవచ్చని ఆ వర్గాలు అంచనా వేస్తోన్నాయి.

## టీ20 ప్రపంచకప్ 2026కు న్యూజిలాండ్ జట్టు ప్రకటన

ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యుల న్యూజిలాండ్ జట్టును ఇవాళ (జనవరి 7) ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా మిచెల్ సాంట్నర్ ఎంపికయ్యాడు. ఉపఖండపు పరిస్థితుల దృష్ట్యా న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు స్పిన్ హెవీ టీమ్‌ను ఎంపిక చేసింది. జట్టులో నలుగురు స్పిన్నర్లకు (సాంట్నర్, బ్రేస్‌వెల్, ఫిలిప్స్, రచిన్) అవకాశం కల్పించింది. ఆర్సీబీ స్టార్ బౌలర్, గతేడాది లీడింగ్ వికెట్ టేకర్ జేకబ్ డఫీ తొలిసారి ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్నాడు. కైల్ జేమీసన్ ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపికయ్యాడు. ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ పితృత్వ సెలవుల కారణంగా కొన్ని మ్యాచ్‌లు మిస్ అవుతారు. వీరిద్దరు గాయాల నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

ఈ జట్టుకు ఎంపికైన మరో ముగ్గురు (ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, సాంట్నర్) కూడా గాయాల నుంచి కోలుకునే క్రమంలో ఉన్నారు. కాగా, ప్రపంచకప్‌లో న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, కెనడా, సౌతాఫ్రికా, యూఏఈ గ్రూప్-డిలో ఉన్నాయి. న్యూజిలాండ్ తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 8న చెన్నైలో ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడుతుంది. దీనికి ముందు న్యూజిలాండ్ భారత్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడుతుంది.



ఈ సిరీస్‌ల్లో భాగంగా జనవరి 11 నుంచి మూడు వన్డేలు జరుగుతాయి. తొలి వన్డే వడోదరలో.. రెండో వన్డే రాజ్‌కోట్‌లో (జనవరి 14), మూడో వన్డే ఇండోర్‌లో (జనవరి 18) జరుగనున్నాయి. అనంతరం జనవరి 21 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభమవుతుంది. జనవరి 21, 23, 25, 28, 31 తేదీల్లో నాగ్‌పూర్, రాయ్‌పూర్, గౌహతి, వైజాగ్, తిరువనంతపురం వేదికలుగా టీ20లు జరుగనున్నాయి. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో నలుగురిని మార్చి ప్రపంచకప్ జట్టును ఎంపిక చేసింది.

**టీ20 ప్రపంచకప్‌కు న్యూజిలాండ్ జట్టు**

- మిచెల్ సాంట్నర్ (కెప్టెన్)
- ఫిన్ అలెన్
- మైఖేల్ బ్రేస్‌వెల్
- మార్క్ చాప్‌మన్
- డెవాన్ కాన్వే
- జేకబ్ డఫీ
- లాకీ ఫెర్గుసన్
- మ్యాట్ హెన్రీ
- డారిల్ మిచెల్
- ఆడమ్ మిల్నే
- జేమ్స్ నీషమ్
- గ్లెన్ ఫిలిప్స్
- చిన్ రవీంద్ర
- టిమ్ సీఫర్ట్
- ఇష్ సోధీ

ట్రావెలింగ్ రిజర్వ్: కైల్ జేమిసన్

### తొలి శతకంతోనే చరిత్రపుటల్లోకెక్కిన ఇంగ్లండ్ యువ ఆటగాడు



సిడ్నీ వేదికగా జరుగుతున్న యాషెస్ చివరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ యువ ఆటగాడు జేకబ్ బేతెల్ సెంచరీతో కదంతొక్కాడు. 22 ఏళ్ల బేతెల్‌కు టెస్ట్‌ల్లో ఇది తొలి శతకం. ఈ శతకంతో అతడు రికార్డుపుటల్లోకెక్కాడు. ఆస్ట్రేలియాపై 22 ఏళ్లలోపు శతకం చేసిన తొమ్మిదో ఇంగ్లండ్ బ్యాటర్ అయ్యాడు. ఈ జాబితాలో జానీ బ్రిగ్స్, జాక్ హెర్న్, పటౌడి, కాలిన్ కౌడ్రే, డేవిడ్ గోవర్, మైక్ అథర్టన్, అలిస్టర్ కుక్, బెన్ స్టోక్స్ ఉన్నారు. మ్యాచ్ విషయానికొస్తే.. బేతెల్ తన అద్భుత శతకంతో ఇంగ్లండ్‌ను ఆధిక్యం దిశగా నడిపించాడు. 99 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఏడు డాట్ బాల్స్ ఆడిన బేతెల్ వెబ్‌స్టర్ బౌలింగ్‌లో బౌండరీ కొట్టి సెంచరీ పూర్తి చేశాడు (162 బంతుల్లో). బేతెల్ సెంచరీ చేసిన అనంతరం అక్కడే మైదానంలో ఉన్న అతని కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. నాలుగో రోజు చివరి సెషన్ సమయానికి బేతెల్ 131 పరుగుల వద్ద ఇన్నింగ్స్ కొనసాగిస్తున్నాడు. అతనికి జతగా బ్రైడన్ కార్స్ (11) క్రీజ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 290 పరుగులు చేసి పోరాడుతుంది. బేతెల్ పుణ్యమా అని ఆ జట్టు 107 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది. ఈ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో బేతెల్ మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. డకెట్, బ్రూక్ తలో 42 పరుగులు చేయగా.. జేమీ స్మిత్ 26, జాక్ క్రాలే 1, రూట్ 6, స్టోక్స్ 1, విల్ జాక్స్ డకౌటయ్యారు. ఆసీస్ బౌలర్లలో వెబ్‌స్టర్ 3 వికెట్లు పడగొట్టగా.. స్టార్క్, బోలాండ్, నెసర్ తలో వికెట్ తీశారు. అంతకుముందు హెడ్ (163), స్టీవ్ స్మిత్ (138) సెంచరీలతో కదంతొక్కడంతో ఆసీస్-తొలి ఇన్నింగ్స్‌లో 567 పరుగుల భారీ స్కోర్ చేసింది. మిగతా బ్యాటరల్లో వెబ్‌స్టర్ 71 (నాటౌట్), వెదర్లాడ్ 21, లబూషేన్ 48, మైఖేల్ నెసర్ 24, కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడుతున్న ఉస్మాన్ ఖ్వాజా 17, అలెక్స్ క్యారీ 16, గ్రీన్ 37 , స్టార్క్ 5, బోలాండ్ డకౌయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో కార్స్, టంగ్ తలో 3, స్టోక్స్ 2, జాక్స్, బేతెల్ తలో వికెట్ తీశారు.

## స్పోర్ట్స్

### వేదిక మార్పుపై బంగ్లాదేశ్ అభ్యర్థనను తిరస్కరించిన ఐసీసీ



ముంబై: టీ20 వరల్డ్‌కప్ లో భాగంగా భారత్‌లో జరిగే మ్యాచ్‌లకు చెందిన వేదికలను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఐసీసీ, బీసీబీ మధ్య వర్చువల్ కాల్ జరిగింది. బంగ్లాదేశ్ చేసిన విన్నపాన్ని తిరస్కరించిన విషయం గురించి బోర్డుకు చెప్పినట్లు ఐసీసీ పేర్కొన్నది. వరల్డ్‌కప్‌లో ఆడాలంటే భారత్‌కు పర్యటించాల్సిందే అని, లేదంటే కీలకమైన పాయింట్లను కోల్పోతారని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక సమాచారం లేదు. వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్ తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7వ తేదీన వెస్టిండీస్‌తో ఆడనున్నది. ఆ మ్యాచ్ కోల్‌కతాలో జరగాల్సి ఉన్నది. ఆ తర్వాత ఇంగ్లండ్, నేపాల్‌తో ఆడనున్నది. భద్రతా దృష్ట్యా భారత్‌లో పర్యటించమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చెప్పింది. ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి ఘటనలు పెరిగిన నేపథ్యంలో రెండు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు బలహీనపడ్డాయి. హిందువుల హత్యలను నిరసిస్తూ ఐపీఎల్ నుంచి బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను తొలగించారు. దీంతో సమస్య మరింత జటిలమైంది.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137